# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక


అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 77 | సోమవారం 17-03-2025 | పేజీలు : 12 | వెల-6




## మేం పనికిరామా?



పోస్టింగ్‌ల్లో వివక్షపై 'ప్రమోటీ'ల ఆవేదన

కీలక బాధ్యతలన్నీ ఆర్ఆర్ కేడర్ ఐఏఎస్‌లకేనా ?

రాష్ట్ర సర్వీసుల నుంచి ఐఏఎస్‌లుగా పదోన్నతి పొందిన అధికారులకు అన్యాయం

కార్పొరేషన్లు, పనిలేని విభాగాలకా?

కలెక్టర్, జేసీ పోస్టుల భర్తీలోనూ చిన్నచూపు

ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక్కరూ లేరు

గగ్గోలు పెడుతున్న ప్రమోటీ ఐఏఎస్‌లు

వేర్వేరుగా కొందరు అధికారుల భేటీలు.. చర్చ

సీఎంను కలిసి విన్నవించాలని ప్రయత్నాలు

2లో

రాష్ట్రంలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారుల్లో దాదాపు 70 శాతం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నేరుగా ఎంపికైన వారుంటే.. మరో 30 శాతం అధికారులు ప్రమోటీఐఏఎస్‌లు. ప్రమోటీలు అంటే.. రాష్ట్ర సర్వీసుల నుంచి ఐఏఎస్‌లుగా పదోన్నతి పొందినవారు. ఫైళ్లను పరిష్కరించడం, క్షేత్రస్థాయిలో ప్రజలకు దగ్గరగా పనిచేసిన అనుభవం వారికి బాగా ఉంటుంది. పనితీరు, సమర్థత ఆధారంగా ఐఏఎసలుగా వారికి పదోన్నతి కల్పిస్తారు. అయితే పోస్టింగ్‌ల విషయంలో తమను చిన్నచూపు చూస్తున్నారని ప్రమోటీ ఐఏఎసలు ఆవేదన చెందుతున్నారు. గత ఎనిమిది నెలలుగా ఇచ్చిన పోస్టింగ్‌ల్లో తమ కేడర్‌లో ఒకరిద్దరికి మినహా ఇతరులకు చెప్పుకోదగ్గ పోస్టింగ్‌లు రాలేదని, కీలకమైన పోస్టింగ్‌ల్లో ఏమాత్రం ప్రాధాన్యం లేకుండా పోయిందని తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో అందరూ ఆర్ఆర్ బ్యాచ్ (డైరెక్ట్) ఐఏఎసలు ఉండటంతో తమను పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇదే అంశంపై ఇటీవల ప్రమోటీ ఐఏఎస్ అధికారులు కొందరు విడివిడిగా సమావేశమై చర్చించారు. ప్రభుత్వాధినేత అయిన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేయాలని భావిస్తున్నారు. ముందుగా ముఖ్యమంత్రి కార్యాలయంలోని ఒకరిద్దరు అధికారులను కలసి తమ గోడు చెప్పుకొందామని ప్రయత్నించినా వారి దర్శనం లభించడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రమోటీ కేడర్ అధికారుల్లో నెలకొన్న ఆందోళన,




పెద్దిరెడ్డి ఆక్రమణలో రూ.100 కోట్ల బుగ్గ మఠం భూములు

తిరుపతిలో ఇంటి పక్కనే 3.88 ఎకరాలు స్వాహా.. అందులోనే కార్యాలయం, వాహనాల పార్కింగ్.. భూములకు కంచె.. దర్జాగా మధ్యలో సీసీ రోడ్డు

సర్వే కూడా చేయలేని స్థితిలో అధికారులు.. అధికారం పోయినా పవర్ తగ్గని పెద్దిరెడ్డి

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 'భూదాహం' అంతా ఇంతా కాదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆయన చేసిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావు. గత జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లూ సొంత నియోజకవర్గం పుంగనూరులోనే కాదు, తిరుపతిలోనూ ఆయన హవా జోరుగా సాగింది. తిరుపతిలో తన నివాసం పక్కనే ఉన్న బుగ్గ మఠానికి చెందిన భూములను గతంలో ఆయన ఆక్రమించారు. వంద కోట్ల రూపాయలకు పైగా విలువైన భూములు ఇప్పటికీ ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. విశేషం ఏమిటంటే.. అధికారం పోయినా కూడా ఆయన నీడ తాకడానికి కూడా అధికారులు భయపడుతున్నారు. కనీసం సర్వే చేసేందుకు కూడా ధైర్యం చేయడం లేదు.

2లో

తిరుపతిలోని మారుతీనగర్‌లో పెద్దిరెడ్డి నివాసానికి ఆనుకుని ఉత్తరం, తూర్పు, వాయవ్య దిశల్లో బుగ్గ మఠానికి భూములున్నాయి. అందులో పెద్దిరెడ్డి నివాసానికి ఉత్తరం, తూర్పు దిశల్లో 3.88 ఎకరాల మఠం భూములకు ఆయన కంచె వేసుకున్నారు. ఆ భూమిలో కార్యాలయ భవనం నిర్మించుకున్నారు. వాహనాల పార్కింగ్‌కు కొంత స్థలం వాడుతున్నారు. ఆక్రమించిన భూమిలో

# రేపు ఢిల్లీకి చంద్రబాబు

అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానించనున్న సీఎం

పలువురు కేంద్ర మంత్రులతోనూ భేటీ

అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధానిని ఆహ్వానించడానికి..



2లో

## ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారు

స్టేషన్ ఘనపూర్ లో ప్రజాపాలన సభ

హాజరైన రేవంత్ రెడ్డి

తెలంగాణ ఉద్యమానికి ఈ ప్రాంతం పురిటిగడ్డ అని వెల్లడి

2లో





## ఇక సూపర్ ఫాస్ట్ గా అమరావతి నిర్మాణం

## సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం

అమరావతి నిర్మాణం దిశగా కీలక ముందడుగు

రూ.11 వేల కోట్ల నిధులు అందించనున్న హడ్కో

జనవరి 22న హడ్కో బోర్డు ఆమోదం తెలిపిన మేరకు నేడు ఒప్పందం

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం దిశగా మరో కీలక ముందుడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నేడు సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష' పాల్గొన్నారు. ఒప్పందం మేరకు ఏపీ రాజధాని అమరావతిలోని నిర్మాణాల కోసం రూ.11 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. జనవరి 22న హడ్కో బోర్డు సమావేశంలో అమరావతికి నిధుల మంజూరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు నేడు హడ్కో... ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది.

## పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్'

ఏపీలో మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు టెన్త్ క్లాస్ పరీక్షలు

టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్న నారా లోకేశ్

సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచన



## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

ఇటీవల జనసేన ఆవిరావీ సభలో పవన్ వ్యాఖ్యలు

పవన్ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల

పవన్ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరానా జీరి?ంచుకున్నట్టుందని విమర్శలు

జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జనసేన ఆవిరావే సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆమె స్పందించారు. పవన్ కల్యాణ్ ... చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్ళొదిలేశారని... ఇప్పుడు ఆయన మోదీ, అమిత్ షా సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్నారని విమర్శించారు. పవన్ మాటలు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీరి?ంచుకున్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన' పార్టీగా మార్చారని వ్యాఖ్యానించారు. "జనసేన... జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్ర రాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా మీ వైఖరి ఉండటం విచారకరం. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి, ఉప ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నాం.



# రామచంద్రా.. ఏమిటీ అరాచకం?

సుమారు మూడెకరాల భూమిని రెండు భాగాలుగా విభజించి మధ్యలో రోడ్డు వేసుకున్నారు. ఆ రోడ్డు రాయల్ నగర్ రోడ్డులో కలుస్తుంది. రెండు భాగాలుగా విభజించిన భూమిలో ఓవైపు గడ్డి పెంచుతుండగా, మరోవైపు గోశాల తరహాలో ఆవులు, మేకలు వంటి వాటి పోషణకు వినియోగిస్తున్నారు. ఆ భూమిలో బోరు కూడా ఉంది. ఆయన ఆక్రమణలో ఉన్న 3.88 ఎకరాల్లో.. సర్వే నంబరు 261-1లో 1.50 ఎకరాలు, సర్వే నంబరు 261-2లో 2.38 ఎకరాలు ఉన్నాయి. తిరుపతి నగరంలో అత్యంత కీలకమైన ప్రాంతంలో ఉన్న ఈ భూముల కనీస విలువ రూ.వంద కోట్లు.

**సర్వేకు అనుమతించని అనుచరులు** బుగ్గ మఠం అధికారులు పెద్దిరెడ్డి ఆక్రమించిన భూములను సర్వే చేయించడానికి గతంలో ప్రయత్నం చేసి విఫలమయ్యారు. 2010లో దేవదాయ శాఖ తిరుపతి ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ నుంచీ సర్వేయర్‌ను వెంటబెట్టుకుని మఠం అధికారులు వెళ్లగా... పెద్దిరెడ్డి అనుచరులు ఆ భూముల్లోకి అడుగు పెట్టనివ్వలేదని సమాచారం. 2017లోనూ, అలాగే 2018లోనూ కూడా ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ సర్వేయర్‌తో వెళ్లినా అదే పరిస్థితి ఎదురైందని మఠం వర్గాలు చెబుతున్నాయి.

**ప్రభుత్వం మారినా అదే పరిస్థితి** 2019-2024 నడుమ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండడం, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రిగా కొనసాగడంతో అప్పట్లో మఠం అధికారులు కబ్జాలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోలేకపోయారు. కనీసం ఆ భూముల్లో అడుగు పెట్టడానికి కూడా సాహసించలేకపోయారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత కూడా అవే పరిస్థితులు కొనసాగుతుండడమే విచిత్రం. వాస్తవానికి గతేడాది జూన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చాక జూలై 29న మఠం భూములు సర్వే చేసి, హద్దులు నిర?యించాలని కోరుతూ తిరుపతి అర్బన్ తహశీల్దారుకు మఠం అధికారులు లేఖ రాశారు. అయితే అర్బన్ తహశీల్దారు స్పందించలేదు. తాజాగా గత నెలలో మరోసారి అర్బన్ తహశీల్దారుకు లేఖ రాసినా ఇప్పటి వరకూ సర్వే జరగలేదు. మఠం భూములు సర్వే చేసి హద్దులు నిర?యించాలంటే అనివార్యంగా పెద్దిరెడ్డి ఇంటి ఆవరణ సహా ఆయన కంచె వేసి ఆక్రమించుకున్న మఠం భూముల్లో అడుగు పెట్టాల్సి ఉంటుంది. అందుకు ఎవరూ సాహసించడం లేదు. తమను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి భవిష్యత్తులో ఇబ్బందులకు గురి చేస్తారన్న భయం కిందిస్థాయి అధికారుల్లో, ఉద్యోగుల్లో బలంగా ఉంది. రాష్ట్రస్థాయి అధికారులు స్పందించి జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇస్తే తప్ప కనీసం సర్వే కూడా జరిగే సూచనలు కనిపించడం లేదు.

**ఆక్రమణలకు గురైన భూములివే..** తిరుపతి ముత్యాలరెడ్డిపల్లెలో 14.49 ఎకరాలు, వేశాలమ్మ గుడి వీధిలో 3.53 ఎకరాలు, మారుతీనగర్ చర్చి సమీపంలో ఒకచోట 1.08 ఎకరాలు, మరో చోట 2.38 ఎకరాలు, మల్లంగుంటలో 47 సెంట్లు, గోవిందరాజస్వామి దక్షిణ మాడ వీధిలో 47 సెంట్లు మఠానికి చెందిన భూములున్నాయి. ముత్యాలరెడ్డిపల్లెలో 14.49 ఎకరాలూ కౌలుదార్లుగా చెప్పుకొంటున్న కొందరు వ్యక్తుల ఆధీనంలో ఉన్నాయి. వేశాలమ్మ గుడి వీధిలోని 3.53 ఎకరాలను స్థానికులు ఆక్రమించుకుని ఇళ్లు కట్టుకునేశారు. సంబంధిత భూముల్లో 126 ఇళ్లు ఉన్నాయి. గోవిందరాజస్వామి గుడి దక్షిణ మాడవీధిలోని 47 సెంట్లు కూడా ఆక్రమణకు గురై ఇళ్లు కట్టుకునేశారు. మిగిలిన భూములు సైతం కౌలుదార్లుగా చెప్పుకొంటున్న వ్యక్తుల స్వాధీనంలో ఉన్నాయి. ఇక మారుతీనగర్‌లో 3.88 ఎకరాలను పెద్దిరెడ్డి ఆక్రమించారు. అవిలాల రోడ్డు విస్తరణలో అక్కడున్న 7 సెంట్ల భూమి పోయింది. దశాబ్దాలుగా బుగ్గ మఠం భూములు ఆక్రమణల పాలయ్యాయి. మిగిలిన కాస్తో కూస్తో కూడా దక్కించుకునే స్థితిలో మఠం లేదు.



**ఏమిటీ బుగ్గ మఠం..?** తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయ పరిసరాల్లో ఏర్పడిన రెండు సహజ నీటి బుగ్గలు గతంలో ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి అవసరాలు తీర్చేవి. వాటి నిర్వహణకు ఏర్పాటైన బుగ్గ మఠానికి చంద్రగిరి రాజులు భూములు దానమిచ్చారు. వాటిపై వచ్చే ఆదాయంతో భక్తులకు బస, భోజన సదుపాయాలను మఠం కల్పించేది. ప్రారంభంలో మఠాధిపతులు ఉన్నప్పటికీ కొన్ని దశాబ్దాల కిందటే ఆ పరంపర ఆగిపోయింది. ఆ స్థానంలో మహంతులు వచ్చారు. వారి హయాంలో భూములను కౌలుకు ఇచ్చారు. 1969లో బుగ్గమఠం ప్రభుత్వ దేవదాయ శాఖ ఆధీనంలోకి వచ్చింది. అప్పటికి మఠానికి గోవిందరాజస్వామి ఆలయంలో, వెలుపల నీటి బుగ్గలు, ఆలయంలో లక్ష్మీమండపం ఉండేవి. మఠంలో రామాలయం, కల్యాణ మండపం, మండపానికి అనుబంధంగా గదులు ఉండేవి. కార్యాలయ భవన సముదాయంలో 14 షాపింగ్ గదులుండేవి. ఇవి కాకుండా 123.43 ఎకరాల భూములుండేవి. అయితే మఠం ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాక 1969-1991 నడుమ 100.94 ఎకరాల భూములను విక్రయించారు. అవి పోనూ 22.49 ఎకరాల భూములు మఠం ఆధీనంలో ఉండాలి. అయితే ఈ మొత్తం భూములు ప్రస్తుతం ఇతరుల ఆక్రమణలో ఉన్నాయి.

**ఆలయాలూ ఆక్రమించేశారు** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసం ఉన్న ముత్యాలరెడ్డిపల్లె మారుతీనగర్‌లో ఉన్న బుగ్గమఠం భూముల్లోని 60 సెంట్ల స్థలంలో శివాలయం, మునీశ్వరాలయం, అక్కగార్ల గుడి, గుర్రప్ప స్వామి గుడి ఉన్నాయి. ఆలయాలతో సహా ఆ భూమంతా ఆక్రమణదారుల చేతుల్లోనే ఉన్నాయి. 2008 జనవరి ఒకటిన అప్పటి ఈవో ఈశ్వరయ్య మారుతీనగర్‌లోని శివాలయం సహా ఇతర ఆలయాలన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. అటెండర్‌ను, వాచ్‌మన్‌ను నియమించారు. భక్తులకు అర్చన తదితర పూజల కోసం టికెట్లు కూడా జారీ చేయించి ఆదాయం పెంచారు. ఇలా 11 నెలల పాటు 60 సెంట్ల స్థలం, అందులోని ఆలయాలూ మఠం నియంత్రణలో నడిచాయి. అంతే.. ఆయన బదిలీ అయిపోయారు. ఇవన్నీ తిరిగి ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఇప్పటికీ మఠం నియంత్రణలో లేవు. ఆలయాల బోర్డుల్లో కూడా అవి మఠానివని పేర్కొనడం లేదు.

**హైకోర్టు ఉత్తర్వులు రాగానే స్వాధీనం** తిరుపతి మారుతీనగర్‌లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కంచె వేసి ఆక్రమించుకున్న మఠం భూమికి సంబంధించి.. సర్వే నంబరు 261-1లోని 1.50 ఎకరా భూమి విషయంలో హైకోర్టు రెండు వారాలు గడువు ఇచ్చింది. అందువల్ల ప్రస్తుతానికి దానిని మినహాయించి సర్వే నంబరు 261-2లోని 2.38 ఎకరాల భూమిపై ద ృష్టి పెడుతున్నాం. ఆ భూమి తనదని మాజీ మంత్రి హైకోర్టులో ఎలాంటి ఆధారాలూ చూపలేకపోయారు. దీంతో మొదట ఆ భూమిని స్వాధీనం చేసుకోవాల్సివుంది. హైకోర్టు ఉత్తర్వుల కాపీ కోసం దరఖాస్తు చేస్తున్నాం. అందగానే భూమి స్వాధీనానికి చర్యలు తీసుకుంటాం.

**- బుగ్గ మఠం ఈవో వెంకటేశ్వర్లు సర్వే చేయిస్తాం** బుగ్గ మఠం అధికారులు సర్వే కోరుతూ జూలైలో లేఖ రాసిన సంగతి నాకు తెలియదు. అప్పటికి నేను తిరుపతి అర్బన్‌లో బాధ్యతలు చేపట్టలేదు. మూడు రోజుల కిందట మాత్రం సర్వే కోసం లేఖ వచ్చినట్టు ఉంది. పరిశీలించి త్వరగా సర్వే చేయించి మఠం భూములకు హద్దులు చూపిస్తాం.

**- తిరుపతి అర్బన్ తహశీల్దారు భాగ్యలక్ష్మి**

**గుడిలోకి ఇంటి నుంచి గేటు** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటి ఆవరణ అనుకునే బుగ్గ మఠానికి చెందిన భూములు, అందులో ఆలయాలు ఉన్నాయి. గుడి ఆవరణలోకి వెళ్లేందుకు తన ఇంటి నుంచే ప్రత్యేకంగా ఒక గేటును ఆయన ఏర్పాటు చేసుకున్నారు.

# మేం పనికిరామా?

సమావేశం గురించి నిఘా విభాగం సీఎంకు నివేదించినట్లు తెలిసింది.

**గతానికి భిన్నంగా...** ప్రభుత్వంలో మొత్తం 400 మందికి పైగా అఖిల భారత సర్వీసు అధికారులు పనిచేస్తున్నారు. వీరిలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్‌ఎస్, ఇతర విభాగాల అధికారులున్నారు. ఐఏఎసలలో నేరుగా యూపీఎస్సీ ద్వారా రిక్రూట్ అయిన ఆర్‌ఆర్‌బ్యాచ్ వారు, రాష్ట్ర సర్వీసుల నుంచి ఐఏఎసలుగా పదోన్నతి పొందిన అధికారులు ఉన్నారు. మొన్నటిదాకా ఈ రెండు కేటగిరీల అధికారులకూ సమబాధ్యతలు, పోస్టింగ్‌లు ఇచ్చేవారు. రాజశేఖరరెడ్డి, చంద్రబాబు హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో ఈ రెండు కేటగిరీల అధికారులకూ పోస్టింగ్‌లు ఉండేవి. జగన్ ప్రభుత్వంలోనూ ఇదే విధానం కొనసాగింది. అయితే కూటమి ప్రభుత్వంలో ప్రమోటీ ఐఏఎసలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి కార్యాలయంలోని కార్యదర్శులు అందరూ ఆర్‌ఆర్ కోటా అధికారులే. అందులో ఒకరు ఐఏఎస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కూడా. తమ కేడర్ వారు ఎవరూ సీఎంఓలో కార్యదర్శిగా లేరన్న ఆందోళన ప్రమోటీ అధికారుల్లో నెలకొంది. సాధారణంగా ప్రమోటీ ఐఏఎసలకు క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం చాలా ఎక్కువ. రాష్ట్ర సర్వీస్ కింద గ్రూప్-1లో డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన వీరు రెవెన్యూ డివిజన్‌లలో ఆర్‌డీఓలుగా, జిల్లా కేంద్రాల్లో డీఆర్‌ఓ, పీడీ డ్వామా, పీడీ డీఆర్‌డీఏ, ఇతర క్షేత్రస్థాయి ప్రభుత్వ వ్యవస్థల్లో సేవలందించి ఉంటారు. రాష్ట్ర, జిల్లా, మండల పరిస్థితులపై వారికి పూర్తి అవగాహన ఉంటుంది. దీంతో ప్రతిభ ఆధారంగా ఐఏఎసలుగా పదోన్నతి కల్పించాక సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ పోస్టులలో నియమిస్తారు. ఆ తర్వాత శాఖల విభాగా?ధిపతులు, కార్యదర్శులుగా కీలక బాధ్యతలు అప్పగిస్తారు.

**నేరుగా కీలక పోస్టింగ్‌లు...** యూపీఎస్సీ ద్వారా నేరుగా నియమితులయ్యే ఆర్‌ఆర్ అధికారులు మొదట సబ్‌కలెక్టర్‌గా పోస్టులు పొందుతారు. ఐఏఎసకు ఎంపికయ్యాక డీఓపీటీలో శిక్షణ పొంది నేరుగా రాష్ట్రాలకు వస్తారు. అప్పటి వరకు వారికి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యల గురించి పెద్దగా తెలియదు. గ్రామీణ అసమానతలపైనా సరైన అవగాహన ఉండదు. ఎవరితో ఎలా వ్యవహరించాలి? కీలకమైన అం శాల్లో సంయమనంగా ఎలా ఉండాల్నో కొందరికి ఇప్పటికీ తెలియదు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం.. ఫైబర్‌నెట్‌లో జరిగిన గొడవలే. ప్రభుత్వమే అధికారులకు రాష్ట్ర పరిస్థితులపై అవగాహన కల్పించాలి. అప్పటి వరకు వారికి క్షేత్రస్థాయి బాధ్యతలు అప్పగించాలి. ఆ తర్వాతే వారికి కీలక బాధ్యతలు అప్పగించాలి. అలా కాకుండా నేరుగా కీలక పోస్టుల్లో కూర్చోబెడితే పాలనా అనుభవం కన్నా సమస్యలే వస్తాయని అనేక అనుభవాలు చెబుతున్నాయి.

**పోస్టింగ్‌ల్లో అసమానతలు** కొంతకాలంగా పోస్టింగ్‌ల విధానంలో తీవ్ర అసమానతలు, వ్యత్యాసా లు ఉంటున్నాయని ప్రమోటీ అధికారులు చెబుతున్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్(జేసీ) పోస్టులనే ఉదాహరణగా చూపిస్తున్నారు. రాష్ట్రంలో 26 జిల్లాలు ఉండగా, కలెక్టర్లుగా 17 మంది ఆర్‌ఆర్ అధికారులను నియమిస్తే, ప్రమోటీ అధికారులకు కేవలం 9 మం దికే అవకాశం కల్పించారు. జేసీ పోస్టుల్లో 21 ఆర్‌ఆర్ కేడర్‌కు ఇస్తే, 5 మాత్రమే ప్రమోటీ అధికారులకు ఇచ్చారు. ప్రభుత్వంలో విభాగాధిపతులుగా అంటే ఆయా శాఖల డైరెక్టర్ లేదా కమిషనర్ పోస్టుల్లో 90 శాతం ఆర్‌ఆర్‌కే ఇచ్చారని ప్రమోటీ అధికారులు చెబుతున్నారు. పురపాలక శాఖలోని రెండు పోస్టులే తమ కేడర్ వారికి ఇచ్చారని, మిగిలిన కీలకమైన పోస్టులన్నీ వారికే అప్పగించారని, తమకు ఏమాత్రం ప్రాధా న్యం లేని పోస్టుల్లో పడేశారన్న ఆందోళన వారిలో నెలకొంది. ఆయా శాఖల్లోని కార్పొరేషన్‌లు, ఏమాత్రం పనిలేని విభాగాల డైరెక్టర్‌లుగా నియమించారని ఓ సీనియర్ ప్రమోటీ అధికారి వాపోయారు. ప్రభుత్వంలో ఇప్పటికీ అనేక కీలకమైన పోస్టులకు రెగ్యులర్ అధికారులు లేరు. ఆ పోస్టులకు ఆర్‌ఆర్ కేడర్ అధికారులనే ఎఫ్‌ఏసీ కింద ఇన్‌చార్జీలుగా నియమించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఓ సీనియర్ ప్రమోటీ అధికారిని కీలక శాఖ కమిషనర్ పోస్టు నుంచి బదిలీ చేసి ప్రాధాన్యం లేని మరో శాఖకు మార్చారు. దీంతో ఆయన తీవ్ర ఆవేదన చెంది నేరు గా సీఎంఓ అధికారులతో వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. రిటైర్మెంట్ కు దగ్గరలో ఉన్న తనను ఎలా మారుస్తారని, ఇది అన్యాయమని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. తెగువ ఉన్నవారు తమ అన్యాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. అత్యధికులు మౌనంగా ఉంటున్నారని ఆ కేడర్ అధికారులు చెబుతున్నారు.

**ముఖ్యమంత్రితో భేటీకి యత్నం** పోస్టింగ్‌లలో ఎదుర్కొంటున్న వివక్షపై ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ అంతరంగాన్ని తెలియజేయాలని ప్రమోటీ అధికారులు భావిస్తున్నారు. మొదట సీఎంకు లేఖ రాయాలని యోచిస్తున్నారు. ము ఖ్యమంత్రే పిలిచి మాట్లాడితే తామెదుర్కొంటున్న సమస్యలను ఆయన ముందు ఉంచాలని అధికారులు ఓ వినతిపత్రాన్ని సిద్ధం చేసినట్లు తెలిసింది. 'మేం ఎవ్వరికీ వ్యతిరేకం కాదు. మాకు జరుగుతున్న అన్యాయా న్ని ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తాం. అందరినీ సమానంగా చూసే బాధ్యత సర్కారుదే. కాబట్టి, మా ఆవేదనను సీఎం ద ృష్టికి తీసుకెళ్లాలనుకుంటున్నాం' అని ఓ సీనియర్ ప్రమోటీ అధికారి

# ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారు

తెలంగాణలో ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని, రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వంటి వీరనారీమణులు పాలించిన నేల ఇది అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఈ ప్రాంతం పురిటిగడ్డ అని ఆయన అభివరి?ంచారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మామునూరు ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని, ఇప్పుడుది నిలుపుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ.800 కోట్లతో వివిధ అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందని ఆయన విమర్శించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారని మండిపడ్డారు. ఉచిత కరెంటు పేరుతో డిస్కంలకు భారీగా బకాయిలు పెట్టారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్లను అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన కారణమైన ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని, ఒక్క సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం గత ప్రభుత్వం చేసిన అప్పులకు సరిపోవడం లేదని, అయినప్పటికీ సంక్షేమ పథకాలకు నిధులు ఆపడం లేదని ఆయన స్పష్టం చేశారు. కడియం శ్రీహరి నిజమైన నాయకుడని, ఆయన తన కోసం ఎలాంటి పైరవీలు చేయకుండా ప్రజల కోసమే పథకాలు అడుగుతారని రేవంత్ రెడ్డి కొనియాడారు.

కడియం కావ్యను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో కొట్లాడి వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, ఖాజీపేటకు రైల్వే డివిజన్‌ను తీసుకువచ్చిందని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్లు పెట్టి నిర్మించినా అది మూడేళ్లు కూడా నిలబడలేదని, అది కాళేశ్వరం కాదని కూలేశ్వరం అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎన్ని, బీఆర్‌ఎస్ నిర్మించినవి ఎన్నో చర్చకు సిద్ధమా? అని కేసీఆర్‌కు ఆయన సవాల్ విసిరారు.

## రేవంత్ రెడ్డి ఫెయిల్డ్ సీఎం అనిపించుకోవడం ఒక అన్నగా బాధ కలిగించింది: కేఏ పాల్

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి 15 నెలల వ్యవధిలోనే ఫెయిల్డ్ సీఎంగా ముద్ర వేయించుకోవడం ఓ అన్నగా తనను బాధించిందని అన్నారు.

"తమ్ముడూ రేవంత్ రెడ్డీ... ఇప్పుడే న్యూస్ లో చూశాను. ఈరోజు నువ్వు మీడియా రిపోర్టర్స్ ని అటాక్ చేయడం, అంతేకాకుండా 10 సంవత్సరాల వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పడం చూశాను. ఇవాళ కనీసం తాగటానికి మంచి నీళ్లు లేవు. అమీర్ పేటలో నీళ్ల కోసం ట్యాంకర్ ని తెప్పించుకుంటున్నాం. హైదరాబాదులో కోటి 20 లక్షల మంది ఉన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మార్చి లోనే నీళ్లు లేవంటే మరి ఏప్రిల్, మే, జూన్ లో పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించు. ఇప్పుడు నువ్వు ఏదో భారత్ సమిట్ పెడితే ఎవరు వస్తారు? ఒక్కసారి అర్థం చేసుకో... దేవుడు మనల్ని ఎందుకు కలిపాడు? నేను పోటీ చేయకుండా వరంగల్లో నీకు ఎందుకు మద్దతు ఇచ్చాను...? రాష్ట్రాన్ని బాగు చేయడానికి, అప్పులు తీర్చడానికి, అభివ ృద్ధి చేయడానికి, మంచి చేయడానికి... మరి నువ్వేం చేస్తున్నావ్...? బీజేపీ వాళ్ళని గెలిపిస్తున్నావ్... అలాగే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ కి మూటలు మోస్తున్నావ్ అని అందరూ చెబుతున్నారు. ఇప్పుడు దోచుకోవడం, దాచుకోవడం, పంచిపెట్టడమేనా లేదా ప్రజల మీద ధ్యాస ఉందా? నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... మంచి నీళ్ల కొరత ఏర్పడుతోంది... విద్యా, వైద్యం అన్నది కనిపించట్లేదు ఈ కొద్ది కాలంలోనే నువ్వు ఇంత ఫెయిల్డ్ ముఖ్యమంత్రి అయితే ఒక అన్నగా, ఒక శాంతి దూతగా, నీ అడ్వైజర్ గా నాకు ఎంత బాధేస్తుంది?" అంటూ కేఏ పాల్ వ్యాఖ్యానించారు.

## పదో తరగతి విద్యార్థులకు

# 'ఆల్ ది బెస్ట్'

ఏపీలో రేపటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఈ క్రమంలో, రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నానని ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని లోకేశ్ సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. కాగా, ఏపీలో ఈసారి పదో తరగతి పరీక్షలకు మొత్తం 6,49,275 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,450 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ఎగ్జామ్ సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు మొత్తం 6 సబ్జెక్టులకు గాను 7 పేపర్లు పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

# రేపు ఢిల్లీకి చంద్రబాబు

సీఎం చంద్రబాబు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ కానున్నారు. ఏప్రిల్ నెలాఖరులో అమరావతి పనుల పునఃప్రారంభానికి మోదీని ఆహ్వానిస్తారు. ఈ భేటీ సందరరేగా రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులతోపాటు పలు ఇతర అంశాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించనున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులను సీఎం కలవనున్నారు.

# అన్నిరంగాల్లో అభివ ృద్ధే ధ్యేయం

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**తుంగతుర్తి, మార్చి 16** జిల్లాను అన్నిరంగాల్లో అభివ ృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి క ృతజ్ఞతగా ఆదివారం తుంగతుర్తిలో ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో త్వరలో చట్టం తేనుందన్నా రు. ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ ఉందని, 2026 జనాభా లెక్క ల ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. రాష్ట్రంలో అర్హులై న ప్రతి ఒక్కరికీ తెల్లరేషన్ కార్డు అందజేస్తామని, అదేవిధంగా త్వరలో సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. బీసీ కులగణనపై కొన్ని ప్రతిపక్షాలు అపోహలు స ృష్టిస్తున్నాయని, 1.03 లక్షల మంది ఉద్యోగులు, 76 వేల డేటా ఎంట్రీ ఆపరేటర్లతో రూ.160కోట్ల వ్యయంతో సామాజిక సర్వే నిర్వహించి కులగణన చేశామన్నారు. ఇది శాస్త్రీయంగా ఖచ్చితంగా నిర్వహించబడిందని, తప్పుదోవ పట్టించే ప్రచారం నమ్మవద్దన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం తన స్వస్థలమని నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు.

**మాది రైతు ప్రభుత్వం: మంత్రి తుమ్మల** ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. నిధులకొరత ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ, రైతుభరోసా పెంపు, సన్నధాన్యానికి బోనస్, భూమిలేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నామన్నారు. రైతులు ఆయిల్‌ఫాం సాగుపై మొగ్గు చూపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ప్రతీ హామీని నెరవేరుస్తుందన్నారు.

**అభివ ృద్ధికి అందరూ సహకరించాలి : ఎమ్మెల్యే మందుల సామేలు** తుంగతుర్తి నియోజకవర్గం అభివ ృద్ధిలో వెనుకబడిపోయిందని, దీనిపై మంత్రి ఉత్తమ్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మందుల సామేలు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే రూ.1400కోట్లు వెచ్చించి పనులు చేసిందన్నారు. వెలుగుపల్లి, రుద్రమ్మచెరువును, వెంపటి చెరువును రిజర్వాయర్ చేయాలని, ఎస్సారెస్పీ కాల్వలను ఆధునికీకరించాలని విజ్ఞప్తి చేశారు.

**తుంగతుర్తి కాంగ్రెసకు కంచుకోట : మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి** తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదని, నియోజకవర్గాన్ని కాపాడుకుందామని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. తుంగతుర్తితో తన బంధం విడదీయలేనిదన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, నల్లగొండ, భువనగిరి ఎంపీలు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, లక్ష్మీకాంతరావు, శంకర్‌నాయక్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్‌రెడ్డి అసెంబ్లీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అసెంబ్లీ సాక్షిగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలకు దిగాయి. టీపీసీసీ పిలుపు మేరకు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. జగదీశ్‌రెడ్డి, కేటీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేసి బీఆర్‌ఎస్ వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. స్పీకర్‌కు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశాయి. హైదరాబాద్ ఎల్బీనగర్‌లో రహదారుల అభివ ృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్పీకర్‌ను అవమానించిన జగదీశ్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ పంజాగుట్ట పోలీసులకు కాంగ్రెస్ కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. మీర్‌పేట్, బడంగ్‌పేట చౌరస్తా, హయత్‌నగర్, బంజారాహిల్స్, మైలార్‌దేవ్‌పల్లి, మణికొండ, చందానగర్, మియాపూర్‌లలో బీఆర్‌ఎస్ నేతల దిష్టి బొమ్మల దహనం చేసి.. ఆందోళనలు చేశారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం యువజన కాంగ్రెస్ నేతలు నిరసనకు దిగారు. కూకట్‌పల్లి వివేకానందనగర్ రిక్షాపుల్లర్స్ కాలనీలో చేపట్టిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు స్వల్ప ఉద్రిక్తతకు దారితీశాయి. ఇటు వరంగల్ చౌరస్తాలో నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రి బస్వరాజు సారయ్య, ఎర్రబెల్లి స్వర? పాల్గొన్నారు. హనుమకొండ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి ఇందులో పాల్గొన్నారు. భువనగిరి జిల్లా కేంద్రం లో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్‌రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఇటు ములుగు, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, మంచిర్యాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లోనూ కాంగ్రెస్ ఆందోళనలు నిర్వహించారు.



# కనకదాసు భవనం కొరకు పట్టా మంజూరు చేయండి





హొళగుంద మండలంలో కనకదాసు భవనం కొరకు మదాసి మదారి కురువ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు కాలిక ప్రసాద్ మాట్లాడుతూ హొళగుంద గ్రామశివారులోని కడ్లేమాగి రస్తాకు వెళ్ళు రహదారిలోని సర్వే నెంబర్ 373 లో 0.30 (ముప్పై సెంట్లు) లో గత 7 సంవత్సరాలుగా అనుభవంలో ఉంటున్నాము మా సంఘానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు ఈ స్థలములోనే చేసుకుంటామని ఈ భూమిని మదాసి కురువ సంఘం సభ్యులు తరఫున కనకదాసు ఆశ్రమము, కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి ఈ భూమిపై సర్వహక్కులు మదాసి మదారి కురువ సంఘానికి వర్తించే విధంగా పట్టా మంజూరు చేయాలని విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్,%౦ు% గిరి,మదాసి మదారి కురువ సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి పెద్దహ్యేట మల్లయ్య,మదాసి కురువ సంఘం మండల కన్వీనర్ కురువ పంపావతి,సంఘం సలహాదారుడు కొగిలాతోట శేషప్ప,బొజ్జన్న,డాక్టర్ రామాంజిని,ఎలార్తి సర్ధార్, గజ్జళ్లి పూజారి రామలింగ,సంఘం ఉపాధ్యక్షులు బసవరాజు,రాయన్న సంగం ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి,మంజు,హొళగుందా మల్లికార్జున,వాడిమెంబర్ చిన్నహ్యేట మంజు,పాపయ్య తాత,తదితరులు పాల్గొన్నారు.

# నాన్న ప్రేమతో చలివెంద్రము





ఈరోజు హొళగుంద మండలం చిన్నహ్యేట గ్రామం బీరప్ప (టీచర్) గారి జ్ఞాపకార్థం నాలుగవ సంవత్సరం ఈయన కుమారుడు మాదాసి కురువ మదారి కురువ మండల ఉపాధ్యక్షుడు బసవ, నాగేంద్ర గారు నిర్వస్తున్నరు...తండ్రి జ్ఞపకరితంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాని సబ్ ఇంస్పెక్టర్ బాల నరసింహులు సంఘం గౌరవ అధ్యక్షులు కాళికా ప్రసాద్ చిన్నహ్యేట శేషగిరి జడ్పీ వైస్ చైర్మన్ గారి బావ శేషప్ప, %ఎం% హళ్లి సర్పంచ్ సుధాకర్ సంఘం రాష్ట్ర నాయకులు రామ్మోహన్ ప్రారంభించరు ఈకార్యక్రమాని ఉద్దేశించి కన్వీనర్ కొడికి రాజు,ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మల్లయ్య.తాలుక మాదాసి కురువ మండల సలహ దారుడు %ణతీ% రామాంజనేయులు మండల అధ్యక్షులు పంపాపతి మాట్లాడుతూ ఈరోజు హొలగుంద వాల్మీకి సర్కిల్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఎంతోమంది ప్రయాణికులు విద్యార్థులు నీటి దాహం తీర్చడం కోసం వారి తండ్రి జ్ఞాపకార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున.సాయిభేష్ రాజా%జ×ఖ% మండల కార్యదర్శి నాగరాజు.వేణు.ఎల్లప్ప మంజు ఆంజినేయ్య.నాగేంద్ర ఘ్ననేశ్.లకమన్న,పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది..

# మన ఊళ్ళ పేర్లూ, మనుషుల పేర్లూ ఇపుడు మనకు విడ్డూరంగా కనిపిస్తున్నాయి.

**మంత్రాలయం మార్చి15పల్లె వెలుగు (ప్రతినిధి)**ఎన్నెన్ని సంస్కృతులు ఈగడ్డపై పుట్టి గిట్టాయో వాటి ప్రభావం ఈపేర్ల మీద పడింది అని మాత్రమే చెప్పగలం.మారన ఒక పెద్ద కవి. మార్కండేయ పురాణం వ్రాశాడు.మార్ అనగానే ఇపుడు చంపడం సూరేస్తుంది. ఈ పేరేమిటి? అనిపిస్తుంది. మారుడు అంటే మన్మథుడు అని మరచిపోయాం . ఒకప్పుడు అందరూ అమరం చదివేవారు 'మదనో మన్మథో మారః ప్రద్యుమ్నో మీనకేతనః' అని ఆపూవిలుకాడి ముద్దుపేర్లు. మన్మథుడు అనకుండా మారయ్య , మారన్న అని పెద్దవాళ్ళు పేరు పెట్టారు. అలాగే కేతన, కేతువు నవగ్రహాలలో ఉన్నాడు. బహుశా జాతకం ప్రకారం ఈపేరు పెడ్తే శుభం కలుగుతుంది అని చెప్పారో ఏమో ఒకప్పుడు మన దక్షిణదేశంలో వీరశైవ వీరవైష?వ మతాల ప్రాబల్యం ఎక్కువగా ఉండింది. ఒకరి గొంతులొకరు కోసుకొనే అంతగా వెర్రి ముదిరిపోయి ఉండింది. జైన బౌద్ధ మతాలు గూడా పుట్టి పెరిగి, పోయాయి. పోతన అనే పేరు ఆరోజుల్లో చాలా మందికి ఉంది. పెంటి , పోతు పదాలు స్త్రీ పురుష జాతివాచక పదాలు. తిండికి తిమ్మరాజు పనికి పోతరాజు అని ఇప్పటికీ అందరి నోటా నానే సామెత. అసలీ కవీశ్వరుడి పేరు పోతరాజు ఈపోతరాజొకడు భాగవతంబు జగద్ధితంబుగన్ అని ఆయనే తన పేరు చెప్పుకొన్నాడు. పోతురాజు పదానికి మాండలికపద కోశం చెప్పిన అర్థం ఇది:- గ్రామ దేవతకు ముందు ఊరేగుచు ముందు నైవేద్యం గొనువాడు. ఎడమచేత ఖండించబడిన తల, కుడిచేత ఖడ్గము గల ఈయన గ్రామ దేవతలు వందమందిలో చిన్నవాడు. పోలేరమ్మ యాయనకు అక్కో వదినో రాజు అనే పేరు చివర రావడం బ్రాహ్మణ




నియోగి కుటుంబాలలో కనిపిస్తుంది. మన పోతరాజూ ఈశాఖకు చెందినవాడే. వీళ్ళలో వీరశైవం పుచ్చుకొన్నవాళ్ళు కొందరు. పోతన మొదట వీరభద్ర విజయము వ్రాశాడు. తర్వాత విష?కథయైన మహాభాగవతం వ్రాస్తూ చేతులారంగ శివుని పూజింపడేని అని చెప్పి శివభక్తి చాటుకొన్నాడు. నోరునొవ్వంగ హరికీర్తి నుడువడేని అని విష?భక్తినీ చాటుకొన్నాడు.పేరు పెట్టేది తల్లిదండ్రులు గదా వాళ్ళకు వీరశైవం వైపు మొగ్గు ఎక్కువగా ఉండవచ్చు. పై గ్రామదేవతలకు మొక్కుకొని బిడ్డకు పోతురాజు అని పేరు పెట్టారేమో! అదే పోతరాజు అయింది .శ్రీనాథుడూ షట్కాల శివపూజా ధురంధరుడు. ఈశ్వరార్చన కళాశీలుడు. ఆయన గూడా హరిహర అభేదం చక్కగా పాటించాడు. కాశీఖండంలో శివుడి నోటే మాలో భేదం చూపేవాడు పాషండుడు" అనే మాట అనిపించాడా మహాకవి. ఆకాలంలో పెద్ద కుటుంబాలలో కొన్ని వీరశైవం అనుసరిస్తూ బంధుత్వం పోకుండా మిగిలిన వాళ్లతోనూ కలిసి ఉండడం జరిగి ఉండవచ్చు. వీరశైవ ప్రభావం అంత బలంగా ఉండేది అప్పుడు. తిక్కన విషయానికివస్తే ఆయన అసలు పేరు తిక్క(యజ్వ) తిక్కశర్మ ,తిక్కడు.క ృతిపతిత్వమభ్యర్థించి వచ్చితి తిక్కశర్మ అన్నాడు ఆదేవదేవుడు. అయ్య, అప్ప, అన్న ఇవి యథోచితంగా చేరే ఉప నామాలు. తమ్ముళ్ళు అన్న చేర్చవచ్చు. కొడుకులు అప్ప చేర్చవచ్చు. అవి కొన్ని వాడుకలో స్థిరపడవచ్చు. నన్నయ నన్నప్ప నన్న పార్యుడు, నన్నియ ఈయన పేరు అని కొందరి మతం. తిక్క ఇపుడు తెలివితక్కువతనం తెలిపే పదం. తిక్కలోడు , తిక్కవెధవ, తిక్కవ్యవహారం. ఈతిక్కన మహాకవికి పూర్వ పూర్వుల నామధేయంగా కూడా సంక్రమించి ఉండవచ్చు. తిరుకాళత్తి నాథుడి పేరే తిక్కగా ముద్దు పేరై ఉండవచ్చు అని చారిత్రకుల ఊహ. దగ్గర ఉండే దేవుళ్ళ పేర్లు పెట్టుకోవడం మన సంప్రదాయం. తిరుమలయ్య, తిరుపతయ్య లాగే శ్రీకాళహస్తి ఈశ్వరుడి పేరూ కొంతమందికి ఉండి ఉంటుంది. అయితే తిక్కన పదానికి ఈదేవుడి పేరు దూరాన్వయం అనిపిస్తూ ఉంది.

# మొగలిచెర్ల అవధూత శ్రీదత్తాత్రేయ స్వామివారితో అనుభవాలు.

**మంత్రాలయం మార్చి16పల్లె వెలుగు (ప్రతినిధి)** పెళ్లి సంబంధాలు రాబోయే శ్రావణ మాసంలో మాఅబ్బాయి వివాహం నిశ్చయం అయిందండీ ఇక్కడే శ్రీస్వామివారి సన్నిధిలో నే పెళ్లి జరిపిద్దామని అనుకుంటూ ఉన్నాము..అమ్మాయి తరపు వాళ్లకు కూడా చెప్పాము.. ఆరోజు మీ దంపతులిద్దరూ ఇక్కడ వుండి. వధూవరులను ఆశీర్వదించాలి. అన్నారు ఆ భార్యాభర్తలు వాళ్లిద్దరూ ఎప్పుడూ శ్రీ స్వామివారి మందిరానికి వచ్చేవారే. శ్రీ స్వామివారి మీద అపారమైన భక్తి కలిగి వున్నవారు..మాకూ బాగా తెలుసు..అందువల్ల ఒక్కక్షణం కూడా సంకోచించ కుండా సరే అనేశాము. పెళ్లికి సుమారు నెలన్నర పైనే సమయం ఉంది. శ్రావణ మాసం వచ్చింది. సహజంగానే శ్రావణమాసం లో వచ్చే శని, ఆదివారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది..మేమూ ఆందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకుంటాము..ఆనెలలో మందిరం వద్ద వివాహాలూ జరుగుతుంటాయి.మొదటివారం గడిచిపోయింది.అప్పుడు గుర్తుకొచ్చింది నాకు..ఆ దంపతులు వచ్చి వాళ్ళబ్బాయి వివాహం అని చెప్పి వెళ్లారు కదా. నేను మర్చిపోయానేమో..అనే సందేహం వచ్చి మా సిబ్బందిని అడిగాను..ఫలానా వాళ్ళబ్బాయి వివాహం ఎప్పుడు? లేక జరిగి పోయిందాని..మా సిబ్బంది కూడా ఆరోజు వచ్చి శ్రావణమాసంలో వివాహం అని చెప్పారే కానీ..ఫలానా తేదీ అని చెప్పలేదు..మళ్లీ మందిరానికి రాలేదు. మనలను సంప్రదించలేదు.. అన్నారు. హమ్మయ్య!..నేను మర్చిపోలేదు అని సంతోషించాను..వివరం కనుక్కోవడానికి ఫోన్ చేసాను. అయ్యా..అబ్బాయి పెళ్లి విషయం నేను వచ్చి మీతో మాట్లాడతాను..వచ్చే ఆదివారం నాడు నేనూ నా భార్యా ఇద్దరమూ గుడికి వస్తాము. అని ముక్తసరిగా బదులిచ్చి, ఫోన్ పెట్టేసాడు.. ఏదో జరిగింది అని అనిపించింది. ఆతరువాత నేను నాపనుల్లో మునిగి పోయాను.ప్రక్క ఆదివారం నాడు ఆ దంపతులిద్దరూ మందిరానికి వచ్చారు..ఈసారి తమ కుమారుడిని కూడా తీసుకొని వచ్చారు..వాళ్ళను చూస్తే..పుట్టెడు దిగులుతో ఉన్నారనిపించింది..శ్రీ స్వామివారి దర్శనానికి వెళ్లి, సమాధి మందిరం గడప వద్ద చాలా సేపు నిలబడి ప్రార్థించుకున్నారు..యధావిధిగా అర్చన చేయించు కున్నారు..నన్ను అనుమతి అడిగి, సమాధి వద్దకు వెళ్లి, సమాధికి తల ఆనించి నమస్కారం చేసుకున్నారు..ఇవతలికి వచ్చేసారు. మీతో ఆరోజు శ్రావణమాసం లో వివాహం అని చెప్పాను కదండీ. అన్నీ మాట్లాడు కున్నాము.నిశ్చయ తాంబూలాలు కూడా తీసుకున్నాము..మరి ఏ కారణమో తెలీదండీ. అమ్మాయి తల్లిదండ్రులు ఫోన్ చేసి. మేము మీ సంబంధం వద్దు అనుకుంటున్నాంమేము బాగా ఆలోచించుకుని ఈ నిర?యం తీసుకున్నాము.." అన్నారండీ..మాకేమి అర్థం కాలేదు..మా ఇంట్లో శుభకార్యం అని బంధువులందరితో చెప్పేశాము. ఫలానా తేదీ నాడు మొగలిచెర్ల లోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి మందిరం వద్ద వివాహం అని కూడా తెలిపాము..ఉన్నట్టుండి వాళ్ళు "పెళ్లి రద్దు" అని చెప్పేసరికి..బాగా బాధపడ్డాము. మేమేమీ కట్న కానుకల దగ్గర పేచీ పెట్టలేదు.మా వైపు నుంచి ఎటువంటి కోరికలూ కోరలేదు..మరి ఎందుకని వద్దన్నారో అర్థం కాలేదు..మనసుకు తీవ్ర కష్టం వేసింది..శ్రీ స్వామివారినే నమ్ముకొని వున్నాము.. ఆయన ఎందుకని మాపై చిన్న చూపు చూశాడో తెలీదు..ఇప్పుడు కూడా ఆయనకే మొర పెట్టుకున్నాం అన్నారు. నమ్మిన వాళ్ళను దైవం ఎప్పుడూ చిన్న చూపు చూడడు..మీకు ఇంతకంటే మంచి సంబంధం కుదురుతుందేమో..కొన్నాళ్లపాటు మీకు వేదన ఉండొచ్చు.. కానీ అది తాత్కాలికంగానే ఉంటుంది..శ్రీ స్వామివారిని నమ్మి వున్నారు..నిశ్చింతగా వుండండి.." అని ఓదార్పుగా చెప్పాను..అన్యమన్యస్కంగానే తలూపారు..తల్లీ దండ్రి తో పాటు వచ్చిన ఆ అబ్బాయి కూడా ముభావంగా వున్నాడు..తిరిగి వాళ్ళ ఊరికి వెళ్లేముందు మళ్లీ ఒక్కసారి ఆ కుటుంబం మొత్తం శ్రీ స్వామివారి సమాధి వద్ద నమస్కారం చేసుకొని వెళ్లారు..మాకూ కొద్దిగా బాధ అనిపించింది.. ఆప్రక్క బుధవారం నాడు ఉదయం పది గంటలప్పుడు. నేనూ మా సిబ్బంది మందిరం లో కూర్చుని వున్నాము.. ఇంతలో ఆ దంపతులు వచ్చారు..వాళ్ళ ముఖాలు సంతోషంతో వెలిగిపోతున్నాయి..ఇద్దరూ నేరుగా శ్రీ స్వామివారి సమాధి మందిరం వద్దకు వెళ్లి నమస్కారం చేసుకున్నారు.. అర్చన కూడా చేయించు కున్నారు..అక్కడనుంచి నేరుగా మా వద్దకు వచ్చి.."వచ్చే గురువారం అబ్బాయి పెళ్లి..ఇక్కడే చేయాలి..మొన్న సోమవారం నాడు మాట్లాడుకున్నాము. ఇంతకూ అమ్మాయి తరపు వాళ్ళు మా బంధువులే!.. వాళ్ళు మా సంబంధం చేసుకోవాలని అనుకున్నారట.. కానీ ఈలోపల మేము వేరే కుదిరింది అని చెప్పడంతో ఊరుకున్నారట..తీరా ఆ సంబంధం తప్పిపోయిందని తెలిసి..మా ఇంటికొచ్చి మాతో మాట్లాడి అన్నీ కుదుర్చుకుని వెళ్లారు..పిల్లలిద్దరూ ఇష్టపడ్డారు..ఆలస్యం ఎందుకని వచ్చే గురువారానికి ముహూర్తం పెట్టుకున్నాము. ఈస్వామి వారు చల్లంగా చూసాడు. మంచి సంబంధమే కుదిరింది అని చెప్పారు..

అనుకున్నవిధంగానే శ్రీ స్వామివారి సన్నిధిలో ఏ ఆటంకం లేకుండా లక్షణంగా వివాహం జరిగిపోయింది. మొదటి సంబంధం తప్పిపోవడానికి ఏ కారణమో తెలీదు..మళ్లీ ఈ సంబంధం కుదిరి వివాహం కావడానికి కూడా కారణం తెలీదు..కారణం తెలిసింది ఒక్క స్వామివారికే..వారు చెప్పరు..మౌనంగా సమాధి నుంచి గమనిస్తూ వుంటారు..అందుకే మేము నిత్యమూ ఒకటి అనుకుంటూ వుంటాము..స్వామి వారి లీలలు మన ఆలోచనలకు అందవు




# పొట్టి శ్రీరాములు 124వ జయంతి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు పత్రిక ప్రతినిధి మార్చి 16** ప్రొద్దుటూరు పట్టణం స్థానిక రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో ఆదివారం అమరజీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు జరుపుకున్నారు పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింక సుబ్రహ్మణ్యం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ఆత్మార్పణంగా అమరజీ పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువజాలం అని ఆయన గాంధీ అనుమయుడుగా సత్యం అహింస ఆయుధాలుగా పోరాటం సాగించారన్నారు అన్నారు పినాకిని యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీమోహన్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు సూర్తేగా తీసుకొని ఈ తరం యువత ఈ దేశ అభ్యున్నతికై క ృషి సాగించాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ అకౌంటెడ్ క ృష?య్య రెడ్డప్ప రెడ్డి రవిబాబు శ్రీనివాసులు రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

# సంప్రదాయ విశ్వాసము



**మంత్రాలయం మార్చి16 పల్లె వెలుగు** ఒక ఎత్తైన దానిపై కూర్చొని కాళ్ళు ఊపిన వారి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల్లో లేక అప్పుల్లో కూరుకుంటారు. ఈనిషేధం ప్రధానంగా పిల్లలపై పూర్వ కాలంలోవిధించబడింది. మొండిపిల్లలు ఈవిశ్వాసంలో అర్థం లేదని తమ పెద్దలతో అంటుంటారు. కానీ పెద్దలు తాము ఇతరుల ద్వారా విన్నదాన్నే చెప్పడం జరుగుతుంది.ఈవిశ్వాసం మూఢంగా కనిపించినా, ఓవాస్తవం కనిపిస్తోంది. అదేమిటంటే అలా పిల్లలు కాళ్ళను ఊపడం ద్వారా ఎంతో శక్తిని కోల్పోతారు. ఇది ఈవిశ్వాసానికి ఒక కారణం. మరో కారణం ఏమిటంటే పూర్వకాలంలో ఔషదాలు ఉంచిన పెట్టెలు, కాసుల పెట్టె, నూనెలు ఉంచిన పాత్రలు మొదలైన వస్తువులు నానమ్మ తాతలు మంచాల క్రింద వాటిని దాచేవారు. వారికి తమలపాకులు, వక్కునమిలే అలవాటు ఉండేది. కాబట్టి ఉమ్మిని ఉమ్మే పాత్రలు కూడా మంచాల క్రింద ఉంచేవారు. ఒక వేళ పిల్లలు ఆమంచాలపై కూర్చొని కాళ్ళూ ఊపినట్లయితే, మంచం క్రింద ఉన్న పాత్రలను లేదా వస్తువులను తన్ని విరగగొట్టాడమో, పగులగొట్టడమో లేక దొర్లించడమో జరిగేది. ఆకారణాలవల్ల పిల్లలపై ఇలాంటి నిషేధం పెట్టారు. పెద్దలమాట వినని పిల్లలు, విలువైన వస్తువులను, మట్టి పాత్రలను కాళ్ళు ఊపుతూ తన్ని పగులగొడుతుండేవారు. తద్వారా ఈధన నష్టం వారి కుంటుంబానికి అప్పును కలిగించవచ్చు. తల్లిదండ్రుల అప్పుల పిల్లలకు కూడ వర్తించేవి కాబట్టి కుటుంబ క్షేమాన్ని ద ృష్టిలో ఉంచుకొని ఇలా ఎత్తైన వాటిపై కూర్చొని కాళ్ళు ఆడించరాదని పెద్దల మంచిమాట, అలాగే ఈ అలవాటు పిల్లల శక్తిని కూడా హరిస్తుంది.

# ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి : సి పి ఎం

## అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి



**డోన్ పల్లె వెలుగు మార్చి 16** సొంత ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణానికి అవసరమయ్యే నిధులు తక్షణమే మంజూరు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,పట్టణ,మండల కమిటీ సభ్యులు శివరాం, రామాంజనేయులు,నక్కి హరి డిమాండ్ చేశారు. ఆదివారం డోన్ పట్టణంలోని కొండపేట ఏరియాలో ప్రజా చైతన్య యాత్ర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకుల బ ృందం పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అనేకమంది పట్టణంలోని పేద ప్రజలు సొంత ఇల్లు లేక ఉన్న ఇళ్లకు అద్దెలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వాలు మారిన ప్రజల సొంత గూడు కల తీరలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చును మా ప్రభుత్వమే భరిస్తుందని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నేటికీ సంవత్సరకాలం పూర్తి అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఇంటి స్థలాల హామీని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. పేద ప్రజలు సొంత ఇంటి ఆశ నెరవేరుతుందన్న నమ్మకంతో ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చినాక ఇచ్చిన హామీ మరిచారా బాబు అని వారు ప్రశ్నించారు. అంతేకాక చాలామంది వ ృద్ధులు వితంతువులు పింఛన్లు లేక అనేక అవస్థలు పడుతున్నారని వారికి పింఛన్లు అందించాల్సిన ప్రభుత్వం ఉన్న పింఛన్లను తొలగించేటువంటి వాటిపై ఉన్న శ్రద్ధ అన్ని అర్హతలు ఉండి ముసలి వయసులో వారి జీవితాలకు ఆసరాగా ఉపయోగపడే పింఛన్లు కూడా అందివ్వడం లేదు అంతేకాక ఇంట్లో ఉన్న పెద్దదిక్కును కోల్పోయి పిల్లల జీవితాలను తీర్చిదిద్ది మూడు పూటల తిండి పెట్టేందుకు ఉపయోగపడే వితంతువు పెన్షన్లు కూడా అందించలేని విధంగా ఈ కూటమి ప్రభుత్వం ఉన్నదని వారి అన్నారు.ఎన్నికలకు ముందు మాత్రం 50 సంవత్సరాలకే పింఛన్ ఇస్తామన్న చంద్రబాబు నాయుడు మాటలు ఓడ మీద ఉంటే ఓడ మల్లన్న- ఓడ దిగాక బోడి మల్లన్న అన్న చందంగా ఈ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇండ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అర్హులైన వారందరికీ వ ృద్యాప వితంతు వికలాంగుల పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నక్కి శ్రీకాంత్, కుల్లాయప్ప,సుధాకర్, శివరాం,కెవిపిఎస్ నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం



## -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 16 . పల్లె వెలుగు** ):అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నంద్యాల పట్టణంలో సంజీవనగర్ గేట్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘణంగా నివాళులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 మద్రాసులో జన్మించారని ఈయన విద్యాభ్యాసం అంతా మద్రాసులోనే జరిగిందని. పొట్టి శ్రీరాములు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడుని తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు ,క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి యైన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆంధ్రులకు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు. ఈయన 1952 డిసెంబర్ 15 న



స్వర్గస్తులైనారన్నారు . ఈయన ఉద్యమ ఫలితంగా 1953 నవంబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిందని. ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు ఎల్లవేళల స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఫరూక్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , మున్సిపల్ సిబ్బంది , తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గర్భదారణలో వచ్చే సమస్యలపై దృష్టిపెట్టాలి

**కామెర్లు, గుండె సమస్యలు, హైబీపీ.. ఇలా ఎన్నో ముప్పులు**
**వైద్యులు తక్షణం గుర్తించి సరైన వైద్యం చేయాలి**
**కర్నూలు కిమ్స్ కడల్స్‌లో అత్యాధునిక సదుపాయాలు**
**రాయలసీమ ప్రాంత గర్భిణీలకు సురక్షిత ఆస్పత్రి**
**ఫాగ్సి, కిమ్స్ కడల్స్ సదస్సులో వైద్య నిపుణులు**



**కర్నూలు పల్లె వెలుగు**.....గర్భే దాల్చినప్పుడు మహిళలకు అనేక సమస్యలు వస్తాయని, వాటిని ఎప్పటికప్పుడు వైద్యులు గమనిస్తూ తగిన చికిత్సలు అందించాలని.. అప్పుడే తల్లీబిడ్డలు పూర్తి క్షేమంగా ఉంటారని వైద్య నిపుణులు చెప్పారు. కర్నూలు కిమ్స్ కడల్స్ ఆస్పత్రి, ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్ అండ్ గైనకలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఫాగ్సి) ఆధ్వర్యంలో కిమ్స్ కడల్స్ ఆస్పత్రి ప్రాంగణంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రాయలసీమలోని వైద్యులకు కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) సదస్సు నిర్వహించారు. ఇందులో ప్రధానంగా గర్భిణీలకు వచ్చే పచ్చకామెర్లు, గుండె సమస్యలు, హైబీపీ, మధుమేహం, ఇతర సమస్యలు.. వాటిని గుర్తించి చికిత్స చేసే పద్ధతుల గురించి వివరంగా చర్చించారు. గర్భే దాల్చినప్పటి నుంచి తప్పనిసరిగా ప్రతినెలా వైద్యుల వద్ద చూపించుకోవాలని, అప్పుడు బీపీ, మధుమేహం, అల్ట్రాసౌండ్ స్కానింగ్ లాంటివి తగిన కాల వ్యవధుల్లో చేయించుకోవాలని నిపుణులు సూచించారు. దానివల్ల తల్లీబిడ్డలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలుస్తుందని, అందుకు అనుగుణంగా తగిన చికిత్సలు చేయడం, ఇతర చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని వివరించారు. కర్నూలు జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలకు చెందిన సుమారు 200 మంది వరకు గైనకాలజిస్టులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, లాప్రోస్కొపిక్ సర్జన్ డాక్టర్ కె.పి. శిల్ప, కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ కె. నవీన్, కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, లాప్రోస్కొపిక్ సర్జన్ డాక్టర్ వై.కుసుమ, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జి.సందీప్ కుమార్, కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ కె. లక్ష్మీప్రసన్న, ఫాగ్సి-2025 ప్రెసిడెంట్ డాక్టర్ సునీతా తందూల్వాద్కర్, కర్నూలు ఓబీజీ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ వి. రాధాలక్ష్మి, గర్భస్థ శిశు సమస్యల నిపుణురాలు డాక్టర్ కె.నివేదిత, కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎ. సుధారాణి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎస్.జె. జానకిరామ్, కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ హెచ్.ఎ. నవీద్, కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ ఎన్. భారతి, కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె. మహమ్మద్ ఫారూక్ తదితరులు పాల్గొన్నారు. తల్లీబిడ్డలకు వచ్చే అన్నిరకాల సమస్యలపై సదస్సుకు హాజరైన వైద్యులకు అవగాహన కల్పించారు. కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని, వీటితో గర్భస్థ మహిళలతోపాటు వారి కడుపులో ఉండే శిశువులకు వచ్చే ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించవచ్చని డాక్టర్ కె.పి. శిల్ప తెలిపారు. గర్భస్థ శిశువులకూ గుండెకు సంబంధించిన సమస్యలు ఉండొచ్చని.. ప్రసవం అయిన తర్వాత వీలైనంత వెంటనే వాటికి తగిన చికిత్సలు అందించాలని పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె. మహమ్మద్ ఫారూక్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జి. సందీప్ కుమార్ అన్నారు. వైద్యరంగంలో వస్తున్న సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించి, తల్లీబిడ్డలను క్షేమంగా ఉంచడం సాధ్యమవుతుందని పలువురు వైద్యనిపుణులు చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే వైద్యులు ఎప్పటికప్పుడు ఇలాంటి సదస్సులకు హాజరవడం ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవాలని సూచించారు.

## ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి ప్లాంట్ ప్రారంభం



**బనగానపల్లె మార్చి 16 పల్లె వెలుగు** కొలిమిగుండ్ల లోని కస్తూరిబా పాఠశాల సమీపంలో ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి మదర్ ప్లాంట్ పథకాన్ని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ప్రజల దాహర్తి ని తీర్చేందుకుఏర్పాటు చేసిన త్రాగునీటి ప్లాంట్ గత మూడు సంవత్సరాలుగా పనిచేయక మూలన పడడంతో గ్రామస్తులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి 4 లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మత్తు పనులు చేయించి ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భేగా మంత్రి స్వయంగా. వాటర్ ట్యాంకర్ తో కూడిన ట్రాక్టర్ ను నడపడం విశేషం. ఈ మదర్ ప్లాంట్ ద్వారా కొలిమిగుండ్ల మండలంలోని 26 గ్రామాలకు 6 ట్రాక్టర్ల ద్వారా ట్యాంకర్లతో మంచినీటిని అందించడం జరుగుతుందని త్రాగునీటి శాఖ డి ఇ మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## మున్సిపల్ కార్యాలయంలో వివిధ ప్రజా సమస్యలపై సమావేశం. అనంత మున్సిపల్ కమిషనర్

**అనంతపురం మున్సిపాలిటీ మార్చి 16 పల్లె వెలుగు** అనంతపూర్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సమావేశం జరుగుతున్నట్లు కమిషనర్ శనివారం ప్రకటనలో తెలియజేశారు ఈ సమావేశంలో అధికారులతో పాటు సభ్యులందరూ హాజరు కావాల్సిఉంది గా ఆయన కోరారు. వివిధ ప్రజా సమస్యలపై చర్చ జరగబోతున్నట్లు ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా హాజరవుతున్నారని, ఆయన తెలియజేశారు.



## పదో తరగతి పరీక్షల యుద్ధం, రణ రంగానికి మేము సిద్ధం!



**సిరివెళ్ల పల్లె వెలుగు** సిరివెళ్ల మండలంలో 10వ తరగతి సర్వం సిద్ధం చేసినట్లు %వీ.జు.నా%లు శంకర్ ప్రసాద్, నాగార్జున రెడ్డి లు తెలిపారు. సిరివెళ్ల మండలంలో 4కేంద్రాలలో 610మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వారు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు బాగా రాయాలని సూచించారు.

## నంద్యాల కలెక్టరేట్లో ప్రజా వినతుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. మార్చి 16 . పల్లె వెలుగు** ఈ నెల 17వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ సూచనల మేరకు వేసవి కాలాన్ని ద ృష్టలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేస్తున్నట్లు కలెక్ట్ తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 17వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జ్యోతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు వసతులు కల్పించండి. బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె మార్చి 16 పల్లె వెలుగు** జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహెూత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఆలయ ఈవో, అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మను కోరారు. శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నందు ఉగాది పండుగ పురస్కరించుకొని ఈనెల 30వ తేదీ నుండి ఏప్రిల్ 5వ వరకు అమ్మవారి రాయబారది, జ్యోతి మహెూత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ ఆదివారం బిసి రాజారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఉగాది ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భేగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి జ్యోతి మహెూత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి కాలం ద ృష్టిలో ఉంచుకొని ఆలయంలో చలువ పందిళ్ళు, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి అమ్మవారి దర్శనం త్వరగా అయ్యేలా చూడాలని ఈఓ తో అన్నారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ స్వామి పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల యుద్ధం, రణ రంగానికి మేము సిద్ధం!



**అనంతపురం జిల్లా మార్చి 16 పల్లె వెలుగు** అనంతపురం జిల్లాలో 10 వ తరగతి సర్వం సిద్ధం చేసినట్లు అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిప్రసాద్ బాబు తెలిపారు. జిల్లాలో 135 కేంద్రాలలో 32,803 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్రాలలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు బాగా రాయాలని సూచించారు.

## అమరజీవి త్యాగం చిరస్మరణీయం

### పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పించిన కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు** ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భేగా నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేయడం వల్లే 1956 నవంబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. మహాత్మాగాంధీ ఆశయాల కోసం కృషి చేసిన మహెూన్నత వ్యక్తి అమరజీవి అని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ యన్.చిన్నరాముడు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, ఎంఈ సత్యనారాయణ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, రామక్రిష?, వాజిద్, సిబ్బంది రవి, మునిస్వామి, వలి, కుమార్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక రూ.61.22 కోట్ల పన్ను వసూళ్లు

### నెలాఖరుకు 100% శాతం పన్నులు వసూలు చేస్తాం నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు వెల్లడి



**కర్నూలు పల్లె వెలుగు**..ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నగరపాలక ఆస్తి, నీటి పన్నులను రూ.61.22 కోట్లు వసూలు అయినట్లు నగరపాలక కార్యాలయ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ.. నగరపాలక ప్రధాన ఆదాయ వనరైన పన్నుల వసూళ్లు నగరంలో విస ృతంగా సాగుతోందని, సెలవు దినమైన ఆదివారం రోజు సైతం రెవెన్యూ, సచివాలయ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ చేపట్టారని వివరించారు. 2024-2025 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.55.96 కోట్ల ఆస్తి పన్నులు, రూ.5.26 కోట్ల తాగునీటి చార్జీలను వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోగా 100% శాతం పన్నులను వసూలు చేస్తామని, నగరపాలకకు ప్రజలు సహకరించాలని మేనేజర్ కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు రామక్రిష?, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,



**గడివేముల పల్లె వెలుగు** ఆదివారం అమరజీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, గడివేముల మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి , ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భేగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ఆత్మార్పణంగా అమరజీ పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువజాలం అని ఆయన గాంధీ అనుమయుడుగా సత్యం అహింస ఆయుధాలుగా పోరాటం సాగించారన్నారు అన్నారు.పొట్టి శ్రీరాములు సూర్తిగా తీసుకొని ఈ తరం యువత ఈ దేశ అభ్యున్నతికై కృషి సాగించాలన్నారు ఈ కార్యక్రమంలో గడివేముల మండలం టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి,యశ్వంత్ రెడ్డి, దేశం నరేంద్ర రెడ్డి, సుదర్శన్ రెడ్డి, షణ్ముఖ రెడ్డి దేశం రమణారెడ్డి, రఫీ,షఫీ,గడివేముల మండల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు..

## తుఫాన్ బీభత్సం.. అమెరికాలో 34 మంది మృతి..

అగ్రరాజ్యం అమెరికాను టోర్నడోలు వణికిస్తున్నాయి. వివిధ రాష్ట్రాలలో పెనుగాలులు విధ్వంసం స ృష్టించాయి. వంద కిలోమీటర్ల వేగంతో వీస్తున్న గాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. రోడ్లపై వెళుతున్న వాహనాలు బోల్తాపడ్డాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. పలు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 34 మంది మ ృత్యువాత పడ్డారని అధికారులు తెలిపారు. కెనడా నుంచి టెక్సస్ వైపు గంటకు 130 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. టోర్నడోల ధాటికి మిస్సోరీలో 12 మంది, ఆర్కన్సాస్‌లో ముగ్గురు, కాన్సాస్‌లో 8 మంది, మిస్సిస్సిప్పీలో ఆరుగురు, టెక్సస్‌లో నలుగురు మరణించారు. ఆర్కన్సాస్‌లో 29 మందికి పైగా గాయపడ్డారు. కార్చిచ్చులు చెలరేగడంతో ఓక్లహోమా, మిస్సోరీ, న్యూ మెక్సికో, టెక్సస్, కాన్సస్‌లలో ఆయా ప్రాంతాల నుంచి జనాలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మిన్నెసోటా, సౌత్ డకోటాలోని పలు ప్రాంతాలకు మంచు తుఫాన్ ముప్పు ఉందని అధికారులు హెచ్చరించారు.

# దళిత వాడల అభివృద్ధిని విస్మరించిన కూటమి ప్రభుత్వం



## -చామకాలువ మద్దిలేరు వాగు,కుందూ నది రక్షణ గోడ ను పూర్తి చేయండి -సిపిఎం డిమాండ్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 16 . పల్లె వెలుగు**):నంద్యాల పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర మూడవ రోజు పాదయాత్రలో బయటిపేట, తెలుగుపేట ప్రాంతాలలోని విధుల్లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి ద్వారా తెలుసుకుంటూ ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, ఎ రాజశేఖర్, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహ, కే మహమ్మద్ గౌస్, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, వీరితో పాటు సిపిఎం కార్యకర్తలు భాను,విజయలక్ష్మి, తిరుపాలమ్మ, ఆంజనేయులు, రానా, షఫీ,హరి, శ్రీనివాసులు, లతోపాటు మరో 30 మంది పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్, తోట మద్దులు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు మాట్లాడుతూ పట్టణంలోని బయటి పేట, తెలుగు పేట ప్రాంతాలలో కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదని, పందులు కుక్కలు ఇతర చిన్న చిన్న ప్రాణులు చనిపోతున్న వాటిని కాలంలో పడేయడం వల్ల అక్కడే నిలిచి చాలా దుర్గంధం వెదజల్లుతున్నదని,వాటిపైన నిలబడిన దోమలు ఇళ్లలోకి చేరి రోగాలు వచ్చేలాగా ఉన్నాయని అధికారులు పట్టించుకోవడం లేదని, మద్దులేరు బాగా వెంట రక్షణ గోడను సగం వరకు నిర్మించి వదిలేయడం వలన వరద వచ్చిన సందరాలేలో ఇల్లు పూర్తిగా నిండిపోతున్నాయని ఆ సమయంలో ప్రభుత్వం ఆదుకోవడంలో చాలా నిర్లక్ష్యంగా ఉన్న సందరాలే ఉన్నాయని, ప్రజా ప్రతినిధులు ఎవరు కన్నెత్తి చూడడం లేదని ఎన్నికల సమయంలో గుర్తు వస్తాము తర్వాత పూర్తిగా మమ్మల్ని మర్చిపోయి మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దోమలపై దండయాత్ర అంటూనే మూడు నెలల క్రితం ఫాగింగ్ చేయడం జరిగిందని కానీ ఇంతవరకు ఒక్కసారి కూడా చేయలేదని విన్నవించారని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన



హామీ ప్రకారం మహిళలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు 1500 ఇస్తామన్న హామీని,ఉచిత బస్సు ప్రయాణ హామీని నెరవేర్చాలని ఇంట్లో ఎంతమంది చిన్నపిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం అమలు చేయాలని, ఒక సంవత్సరం అందర్నీ మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఎండాకాలం లో ఇంట్లో ఫ్యాన్ వేసుకోవాలంటే కరెంటు చార్జీలు పెరగడం వలన భయాందోళనకు గురవుతున్నామని, గతంలో 200/- వస్తే 500/- రూపాయలు బిల్లు వచ్చేలా పెరగడం వలన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు.ప్రజల్లో తిరుగుబాటు సంవత్సరం కాకముందే మొదలైందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పుడు నెరవేరుస్తాం అప్పుడు నెరవేరుస్తామని కాలం వెళ్లబుచ్చుతుందని, ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజల తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# అమరజీవ పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించిన నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం



**నంద్యాల . మార్చి 16 .పల్లె వెలుగు:**అమరజీవ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా స్థానిక సంజీవ నగర్ నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహం కి నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వివిధ ఆర్య వైశ్య సంఘ అధ్యక్ష, కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు.ఈ సందర్భంగా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 1952 అక్టోబర్ 10 నుండి 58 రోజులపాటు మద్రాస్ లో ఆమరణ నిరాహారణ దీక్ష చేసి మన అందరి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించారు అన్నారు.అనంతరం పూల మాల వేసి నివాళలు అర్పించారు.అలాగే అధికారికంగా జయంతి నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, వాసవి మహిళామండలి, వాసవి సేవదళ్, వాసవి దీక్షామండలి, ఆర్య వైశ్య సేవా కేంద్రం, వాసవి యూత్ క్లబ్, వాసవి యువసేన, అవొపా,నంద్యాల మండల ఆర్య వైశ్య సంఘం,ఆర్య వైశ్య హక్కుల సాధన సమితి,నూనెపల్లె ఆర్య వైశ్య సంఘం,యువజన సంఘం,వైశ్య సహాయ వారధి, నంద్యాల జిల్లా పొట్టి శ్రీరాములు పవిత్ర స్మూతీ హక్కుల పరిరక్షణ సమితి మరియు వివిధ ఆర్యవైశ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు పాలుగోన్నారు.



# 32 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ







## -జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 16 .పల్లె వెలుగు :**పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు 32,25,538 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్తోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందరరేలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 29 మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 32 లక్షల 25 వేల 538 రూపాయలను చెక్కుల రూపంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందరరేగా నంద్యాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి కొద్ది కాలంలోనే 76,91,290 రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు .. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జిలో , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# అమరజీవి త్యాగం చిరస్మరణీయం

## పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పించిన కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు**...ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందరరేగా నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేయడం వల్లే 1956 నవంబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. మహాత్మాగాంధీ ఆశయాల కోసం క ృషి చేసిన మహొన్నత వ్యక్తి అమరజీవి అని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ యన్.చిన్నరాముడు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, ఎంఈ సత్యనారాయణ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, రామక్రిష?, వాజిద్, సిబ్బంది రవి, మునిస్వామి, వలి, కుమార్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ యంపి.ఎమ్ రెడ్డి సేవలు చిరస్మరణీయం: బిసి రాజారెడ్డి

**బనగానపల్లె మార్చి 16 పల్లె వెలుగు** సుప్రసిద్ధ సముద్ర శాస్త్రవేత్త డాక్టర్ యంపి.ఎమ్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని అరుణ భారతి సాహితి సంస్థ అధ్యక్షులు , బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. కర్నూలులోని టీజీవి కళాక్షేత్రంలో తెలుగు కళా స్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన డాక్టర్ యంపి.ఎమ్ రెడ్డి సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందరరేగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ ... డాక్టర్ యంపి.ఎమ్ రెడ్డి నంద్యాల జిల్లా సుద్దమల్ల గ్రామంలో పుట్టి పెరిగి భారతీయ తొలి సముద్ర శాస్త్రవేత్తగా ఎదిగారన్నారు. ఆయన 1964 నుండి 1968 వరకు కెనడా దేశంలో ఉండి ప్రపంచంలోని అన్ని సముద్రాలను సందర్శించి పరిశోధనలు చేశారన్నారు. సముద్ర శాస్త్రం పై ఆయన రాసిన పుస్తకాలను కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రచురించిందన్నారు. డాక్టర్ యంపి.ఎమ్ రెడ్డి రచించిన సముద్ర శాస్త్ర గ్రంథాలే ప్రపంచంలోని అన్ని యూనివర్సిటీలలో సముద్ర శాస్త్ర, మత్స్య శాస్త్ర విద్యార్థులు పాఠ్య గ్రంథాలుగా చదువుకోవడం కర్నూలు , నంద్యాల జిల్లాలకు గర్వకారణం అన్నారు. ప్రస్తుత సమాజంలో మానవీయ విలువలు అంతరించిపోతున్నాయన్నాయన్నారు. డాక్టర్ యంపి.ఎమ్ రెడ్డి విదేశాలలో భారతీయ సాంప్రదాయ విలువలను చాటి చెప్పారన్నారు. ప్రముఖ కథా రచయిత ఇనాయతుల్ల మాట్లాడుతూ డాక్టర్ యంపి.ఎమ్ రెడ్డి అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి గడించినా తన సొంత ఊరు సుద్దమల్లను ఎప్పుడూ విస్మరించలేదన్నారు. తన గ్రామ విశేషాలను తెలుపుతూ మా ఊరి ముచ్చట్లు పేరుతో ఆయన రాసిన పుస్తకం అత్యంత అరుదైనదన్నారు. డాక్టర్



యంపి.ఎమ్ రెడ్డి కుమార్తె మాలతి మాట్లాడుతూ ... తమ తండ్రి తమకు అన్నివేళలా స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. తమను ఎంతో క్రమశిక్షణతో పెంచి ఉన్నత స్థాయికి చేరేలా చూసాడన్నారు. డాక్టర్ యంపి.ఎమ్ రెడ్డి కుమారుడు డాక్టర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి కెనడాలో ఉండి కూడా భారతీయ సంస్క ృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ , టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య , ప్రముఖ గజల్ గాయకుడు మహమ్మద్ మియా, మద్దిలేటి యాదవ్ , గౌరు హరిచంద్ర రెడ్డి , జంధ్యాల రఘు బాబు , డాక్టర్ యంపి.ఎమ్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కళ్యాదుర్గ్ రోడ్డు లో రాజా హొటల్ వద్ద హై టెన్షన్

**అనంతపురం మార్చ్ 16 పల్లె వెలుగు** అనంతపురం నగరంలోని రాజా హొటల్ దగ్గర్లో ఉన్న అక్రమ నియమాలను అధికారులు తొలగించార. 106-1 ఉన్న 68 సెంట్లు భూమిలో హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం ఈ చర్యకు పునుకొన్నట్లు మీడియా తో వివరించారు. అందులో ఉన్నవారిని అధికారుల సమక్షంలో పోలీసు బందోబస్తు తో ఖాళీ చేయించారు. జెసిబీ లతో అక్రమ కట్టడాలను గట్టి పోలీస్ బందోబస్తుల మధ్య తొలగించడం జరిగింది.



# శ్రీ మూలపెద్దమ్మ అమ్మరి జాతర మహొత్సవ ఆహ్వాన పత్రిక విడుదల చేసిన ఎమ్మెల్యే చరిత రెడ్డి.

**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం శ్రీ మూల పెద్దమ్మ జాతర ఆహ్వాన పత్రికను పాణ్యం ఎమ్మెల్యే చరితరెడ్డి, మరియు గౌరు వెంకటరెడ్డి వారినివాసంలో శ్రీ గడివేముల మూల పెద్దమ్మ జాతర మార్చి 30 తేదీ నుండి ఉగాది పండుగ సందరరేగా ములపెద్దమ్మా వారి జాతర మహొత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు, ఆలయ కమిటీ చైర్మన్ వారు ఎమ్మెల్యే గారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించరు,అనంతరము జాతర కార్యక్రమానికి ఆహ్వానించరు,ఈ కార్యక్రమంలో గౌరు జనార్ధన్ రెడ్డి, గడివేముల మండల టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి,ఆలయ అధికారి రామలింగారెడ్డి,ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి ,ఆలయ కమిటీ సభ్యులు మరియు, రమణారెడ్డి, షణ్ముఖ రెడ్డి,రఫీ, షఫీ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## జిరాక్స్ మరియు ఇతర కళాశాలల ప్రచురణ ఫ్లెక్సీలను నియంత్రించాలి

### అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి డక్క కుమార్



**జూపాడుబంగ్లా మార్చి 16పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదలవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. అదేవిధంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు రవాణా శాఖ వారు బస్ పాస్ లేకపోయినా హాల్ టికెట్ చూపించి ఫ్రీగా పరీక్షలు పూర్తయ్య వరకు ఆర్టీసీ డిపార్ట్మెంట్ యొక్క బస్సులను విద్యార్థులు వినియోగించుకోవొచ్చు . మరియు పబ్లిక్ కేంద్రాలుగా ఉన్నటువంటి పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని మరియు పబ్లిక్ కేంద్రాల కు దగ్గరలో ఉన్నటువంటి బుక్ షాప్ మరియు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని వారన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ %ఊ% కార్పోరేట్ కళాశాలలు పరీక్ష కేంద్రాల వద్ద ప్రచురణార్థం వారి యొక్క కళాశాల పేరుతో ఫ్లెక్సీలు కట్టడన్ని మండల జిల్లా విద్యాశాఖ అధికారులు వాటిని నియంత్రించాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘంగా వారికి తెలియజేస్తున్నాం. లేనియెడల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వాటిని తొలగించడం జరుగుతుందన్నారు .

# అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరనీయులు


**బనగానపల్లె మార్చి 16 పల్లె వెలుగు** పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రానికి చిరస్మరణీయులని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు అన్నారు.



పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందరరేగా బనగానపల్లె శాఖ గ్రంధాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహింపబడ్డాయి.ఈ సందరరేగా ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ఎం శ్రీరాములు మాట్లాడుతూ, ఆంధ్రులు ఉన్నంతకాలం శ్రీ పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు .ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసిన ఆయన ద ృఢ సంకల్పం ఎప్పటికీ స్ఫూర్తి దాయకం. నేడు పొట్టి శ్రీరాములు జయంతి సందరరేగా ఆయనకు హ ృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు ఎగ్బాల్ అహ్మద్, కేసి యాగంటయ్య, ఏవీఎస్ రామ గోవిందయ్య, సుబ్రహ్మణ్యం, బి. శ్రీనివాసులు, జె.సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే సంవత్సరంలో రెండు పంటలు తీసిన హరిబాబును అభినందించిన రైతులు

**దొర్నిపాడు మార్చి 16 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని భాగ్యనగరం గ్రామానికి చెందిన వెంకయ్య కుమారుడు హరిబాబు కు చెందిన 6 ఎకరాల తన సొంత భూమిలో ఖరీఫ్ లో వరి పంట సాగుచేసి ఎకరానికి 45 బస్తాలు పండించి రెండవ పంటగా ఆవాల పంటసాగు చేసి తక్కువ పెట్టుబడితో ఎకరానికి నాలుగు క్వింటాళ్ల ఆవాలు పండించిన ఆదర్శ రైతు హరిబాబును గ్రామానికి చెందిన రైతులు బ్రహ్మయ్య, సుభాష్ రెడ్డి ,కిష్టారెడ్డి భాష ఆనందరావులులఅభినందించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామానికి ఆదర్శంగా మిగిలి తోటి రైతులకు రెండు పంటలు తీసి ఆదర్శ రైతుగా మిగిలాడని ఆనందం వ్యక్తం చేశారు పండించిన వరి ,ఆవాల పంటలకు గిట్టుబాటు ధర లభించింది అని వారు అన్నారు క్వింటా ఆవాలు పదివేల ఐదు వందల రూపాయలకు విక్రయించడం కూడా జరిగిందని వారు తెలిపారు అనంతరం హరిబాబు మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి తక్కువ పెట్టు బడితో ఎక్కువ దిగుబడి సాధించా నని ఆయన అన్నారు నాకు అభినందనలు తెలిపిన రైతులకు క ృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పాల్గొన్నారు



# స్మార్ట్ మీటర్లు రద్దు చేయండి.

### విద్యుత్ బిల్లులపెరుగుదలను అరికట్టాలి. సిపిఎం డిమాండ్.

**ఆళ్లగడ్డప్రతినిధి మార్చి 16 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం బిగిస్తున్న స్మార్ట్ పీటర్ల వల్ల వినియోగదారులపై వేల రూపాయలు విద్యుత్ ఛార్జీలు పేరిగిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే జోక్యంచేసుకొని స్మార్ట్ మీటర్లు బిగించడానికి రద్దు చేయాలని, వినియోగదారులు, ప్రజలపై భారాలు పడకుండా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి .రామచంద్రుడు, సిపిఎం ఆళ్లగడ్డ ఏరియా సభ్యులు శంకర్ ,సుధాకర్ లు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలోని పలు చిన్న వ్యాపార సంస్థలు,ఫ్లోర్ మిల్లు లు, వాటర్ ప్లాంట్, వెల్డింగ్ షాప్ లు, పెట్రోల్ బంక్ మరియు చిన్న చిన్న వ్యాపారస్తులు వద్ద నిర్వహించిన సర్వేలో జనవరి నెలలో ప్రభుత్వం బిగించిన స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ బిల్లులువిపరీతంగ పెరిగినట్లు వెల్లడైందన్నారు. బతుకు తెరువు కోసం నలుగురు వ్యక్తులను పెట్టుకొని వెల్డింగ్ షాప్ పని చేస్తుంటే గత రెండు నెలల క్రితం 6000 నుండి 7వేల రూపాయల వరకు కరెంటు బిల్లు వచ్చేదని, ప్రభుత్వ పుణ్యమా అని అంటూస్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల 26వేల రూపాయలు కరెంటు బిల్లులు వచ్చాయని వె ల్డింగ్ కార్మికులు తమ ఆవేదనను సిపిఎం నాయకులు ద ృష్టికి తీసుకువచ్చారు. అలాగే చిన్నపాటి వాటర్ ప్లాంట్ నడుపుకుంటున్న తమకు రెండు నెలల క్రితం 12 వేల రూపాయలు నుండి 13 వేల వరకు బిల్లులు వచ్చేవని ప్రస్తుతం 32,000 నుండి 34,000 వరకు ఫిబ్రవరి నెల మార్చి నెల బిల్లులు వచ్చాయని, రొట్టె పిండిమిషన్ , చిన్నపాటి ఫ్లోర్ మిల్ లకు గతంలో పదివేల రూపాయలు బిల్లులు వచ్చేవని ప్రస్తుతం 14 వేల నుండి 18 వేల వరకు బిల్లులు వచ్చాయనీ స్వయం ఉపాధి కోసం చిన్నపాటి ఉపాధి వ్యాపారాలు పెట్టుకుంటే



మూడిందల పెరుగుదలతో విద్యుత్ బిల్లులో వస్తున్నాయని అందువల్ల తమ కుటుంబ జీవనోపాధి చాలా కష్టమవుతుందని సిపిఎం నాయకులు తెలియజేశారు. అలాగే గతంలో 60నుండి70 వేలరూపాయల వరకు బిల్లులు వచ్చే పెట్రోల్ బంకులకు ప్రస్తుతం స్మార్ట్ మీటర్ల వల్ల లక్ష రూపాయలు దాటుతున్నవన్నీ తెలియజేశారు. పెరిగిన విద్యుత్ బిల్లులపై సంబంధిత విద్యుత్ అధికారులకు తెలియజేసిన ఏ మాత్రం పట్టించుకోవడం లేదనీపలువురు తెలియజేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఇచ్చినటువంటి వినియోగదారుల వద్దకెళ్లి వారి మీటర్లు పరిశీలించి వారికి విద్యుత్ బిల్లుల భారం తగ్గేలా చేయాలని, బిల్లుల పెరుగుదలకు కారణమైన మాట మీటర్లను వెంటనే రద్దుచేసి, వారికి పాత మీటర్లనే ఇవ్వాలని సిపిఎం నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరించిన విద్యుత్ విధానాలను గత ప్రభుత్వం మరియు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యుత్ ఒప్పందాల వల్లనే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, వాటి వల్ల ప్రజలందరిపై భా రాలు పడుతాయని, కేవలం కార్పొరేట్ కంపెనీలకు, అదాని సంస్థలకు మేలు చేసేందుకు ప్రజలపై విద్యుత్ బారాలు మోపుచున్నారని ప్రజలందరూఐక్యమై స్మార్ట్ మీటర్లకువ్యతిరేకంగా పోరాడాలనీ ప్రజలను కోరారు.

---

## జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు తాగు, సాగు నీరు అందించడమే లక్షంగా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలి

**కోడుమూరు, మంత్రాలయం, ఆలూరు ప్రాంతాల వాసులు తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు**

**వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు నిర్మించుకుంటే తాగు, సాగు నీటి కష్టాలు తీరుతాయి..**

**ఎం.పి బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు పల్లె వెలుగు .** కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు సాగు , తాగు నీరు అందించడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు , అధికారులు క ృషి చేయాలని ఎం.పి బస్తిపాటి నాగరాజు కోరారు.. జిల్లా పరిషత్ లో జెడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందరరేగా ఎం.పి మాట్లాడుతూ జిల్లాలో ని కోడుమూరు , మంత్రాలయం, ఆలూరు ప్రాంతాలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు.. అల్లారుదిన్నె నుంచి నీటి సరఫరా అయ్యే పైపు లైన్లు దెబ్బతినడంతో బిలేకల్లు, అట్టేకల్, ఉప్పాలదొడ్డి గ్రామాల ప్రజలు తాగునీరు లేక అల్లాడుతున్నారన్నారు.. మరో పక్క గాజులదిన్నే ప్రాజెక్టుకు కూత వేటు దూరంలో ఉన్న కోడుమూరు పట్టణంలో వారానికి ఒకసారి తాగునీరు అందే దుస్థితి నెలకొందన్నారు.. కోడుమూరు పట్టణ ప్రజలకు తాగు నీటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.. ఇక జిల్లాలో గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టు లను నిర్మించుకుంటే తాగు నీటి తో పాటు సాగు నీరు అందుతుందన్నారు..ఈ సమావేశంలో మంత్రి టీ.జి భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా , నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గానియా , పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, ఆలూరు ఎం.ఎల్.ఏ విరూపాక్షి, నందికొట్కూరు ఎం.ఎల్.ఏ జయసూర్య, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, కర్నూలు , నంద్యాల జిల్లాల జెడ్పిటీసీలు, ఎంపీపీలు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మను పరామర్శించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా జాయింట్ కలెక్టర్



**భీమవరం చీఫ్ బ్యూరో : మార్చి 16 పల్లె వెలుగు** కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డిలు పరామర్శించారు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ న్యూఢిల్లీలో ఇటీవల అనుకోని ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడిన విషయం తెలిసినదే. ఆదివారం స్థానిక కేంద్రమంత్రి స్వగ ృహానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డిలు స్వయంగా వెళ్లి కేంద్రమంత్రిని కలిసి పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, గాయాలు నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పాణ్యం నియోజకవర్గంలో త్రాగునీటిసమస్యలు లేకుండా చూడండి

### పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత



**కర్నూలు పల్లె వెలుగు** . పాణ్యం నియోజకవర్గం లోని త్రాగునీటిసమస్యలు పరిష్కరించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ కల్లూరు మండలం యాపర్లపాడు గ్రామంలో త్రాగు నీటి సమస్య ఎక్కువగా ఉందని పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు.. అదే విధంగా ఉల్లిందకొండ, తడకనపల్లె, పర్ల, నెరవాడ ఏ.గోకులపాడు గ్రామాల్లో కూడా నీటి ట్రాన్స్పోర్ట్ చేయాలని కోరారు. కల్లూరు మండలంలో పలు గ్రామాల్లో నీటి సమస్య ఉందని,నిధులను మంజూరు చేయాల్సిందిగా జిల్లా పరిషత్ సీఈఓ కు లేఖను ఇవ్వడం జరిగిందన్నారు.. ఓర్వకల్లు మండలం తిప్పాయపల్లె గ్రామంలో కూడా త్రాగు నీటి సమస్య ఉందని, ఇక్కడ కూడా నీటిని ట్రాన్స్పోర్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు... సోమయాజులపల్లె, కొమరోలు, శకునాల గ్రామాలకు కూడా త్రాగునీటి ఎద్దడి ఉందని, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు.

## విద్యుత్ సబ్స్టేషన్ను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**బత్తలపల్లి సత్య సాయి జిల్లా మార్చ్ 16 పల్లె వెలుగు** బత్తలపల్లి మండలం అప్పరాచెరువులో రూ1.62 ఓట్లతో అప్ గ్రేట్ చేసిన 11 కెవి విద్యుత్ సబ్స్టేషన్ను మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ విద్యుత్ ఉపకేంద్రం ద్వారా అప్పరా చెరువు చెన్నపట్నం, జ్వాలాపురం గ్రామాలకు త్రీఫేజ్ నిరంతర విద్యుత్తు అందుతుందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలను తీర్చాలని అధికారులకు సూచించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు భావితరాలకు ఆదర్శం :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 16 పల్లె వెలుగు** అమర జీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందరరేగా బీసీ సంక్షేమ శాఖ మరియు ఆర్యవైశ్యుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవంలో పాల్గొని భీమవరం శ్రీ మావుళ్ళమ్మ గుడి వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు మరియు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమని అన్నారు. ఆయన అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రాణాలను కూడా పణంగా పెట్టిన మహెూన్నత వ్యక్తి అన్నారు. ఆయన జీవితం భావితరాలకు ఎప్పటికీ అనుసరణీయం మన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం అహింస హరిజనోద్ధరణకు ఆయన జీవితాంతం క ృషి చేశారని అన్నారు. 56 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి సాధించిన త్యాగ ఫలితమే ఉమ్మడి తెలుగు రాష్ట్రాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. ఆంధ్రుల జాతిపితలి శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్రులు ఉన్నంతకాలం చిరస్మరణీయులనీ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసిన ఆయన ద ృఢ సంకల్పం, త్యాగనిరతి ఎప్పటికీ సూర్తిదాయకమని శాసన సభ్యులు మరియు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భాష ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన అమరడు శ్రీ పొట్టి శ్రీరాములు అని అన్నారు . ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన త్యాగశీలి చిరస్మరణీయుడిగా తెలుగు జాతి ఆరాధ్య దైవముగా నిలిచి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తాహసిల్దార్ రావి రాంబాబు, ఏ ఎస్ డబ్ల్యూ కె.వెంకటేశ్వర్లు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, వివిధ ఆర్య వైశ్య సంఘాల అధ్యక్షులు, వబిలి శెట్టి వెంకటేశ్వరరావు, ఓలేటి శ్రీనివాస్, కంచర్ల వెంకట రమణారావు, ఐ టి పొట్లూరి గోవెంకట క ృషా?రావు, వి.వెంకటేశ్వరరావు. పి.శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి 16పల్లె వెలుగు** రోజురోజుకు వేసవి ఉషో?గ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కె.వె ట్రిసెల్వి జిల్లా ప్రజలకు సూచించారు. ఎండ తీవ్రత వడగాల్పులు సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండ తీవ్రత గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ ఎండ తీవ్రత వల్ల అప్రమత్తంగా వుంటూ నెత్తికి టోపీ లేదా రుమాలు కట్టుకొని, కాటన్ వస్త్రాలు ధరించాలని సూచించారు. తరచుగా నీటిని త్రాగుతూ ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు లేక నిమ్మకాయ రసం, కొబ్బరినీరు తాగాలన్నారు. ఎవైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యున్ని సంప్రదిం చాలన్నారు. శరీరాన్ని డీహైడ్రేడ్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బొనేటెడ్ శీతల పానీయాలు మానుకోవాలని సూచించారు.

## నూతన తాసిల్దార్ కార్యాలయం ప్రారంభం




**దొర్నిపాడుమార్చి 16పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో సోమవారం నూతన తాసిల్దార్ కార్యాలయాన్ని తాసిల్దార్ సుభద్ర ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తున్నట్లు డిప్యూటీ తాసిల్దార్ మాధవ తెలిపారుఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన భవనము శిథిలావస్థకు చేరుకోవడంతో కార్యాలయం పక్కనే ఉన్న ఎంపీడీవో కార్యాలయం నందు రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహించేవారు అన్నారు రెండు కార్యాలయాలకు వచ్చే ప్రజల కు అధికారులకుసరైన వసతులు లేక ఇబ్బందులు పడేవారు అన్నారు ఇటీవల గ్రామంలో గల బీసీ బాలికల వసతి గ ృహం ఆర్లగడ్డకు తరలిం చడంతో అక్కడ ఉన్న భవనాలను గదులను మరమ్మత్తులుచేయించుకుని ఆ భవనంలోనికి మారుతున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి-ఎంఈఓ



**పాములపాడు మార్చి 16పల్లె వెలుగు :** పదవ తరగతి పరీక్షలకు మండలంలో పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎం యు బాలాజీ నాయక్ తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పాములపాడు మండలంలో ఎగ్జామ్స్ సెంటర్లు రెండు ఒకటి జడ్పీహెచ్ఎస్ పాములపాడు రెండో సెంటర్ ఏపీ మోడల్ స్కూల్ పాములపాడు పాములపాడు సెంటర్లో 200 మంది విద్యార్థులు ఎగ్జామ్ రాస్తున్నారు . ఏపీ మోడల్ స్కూల్లో 230 మంది ఎగ్జామ్ రాస్తున్నారు ఎగ్జామ్ సంబంధించిన అన్ని సౌకర్యాలు రెడీ చేయడం జరిగింద పాములపాడు మండలంలో ఎగ్జామ్స్ సెంటర్లు రెండు ఒకటి జడ్పీహెచ్ఎస్ పాములపాడు రెండో సెంటర్ ఏపీ మోడల్ స్కూల్ పాములపాడు పాములపాడు సెంటర్లో 200 మంది విద్యార్థులు ఎగ్జామ్ రాస్తున్నారు . ఏపీ మోడల్ స్కూల్లో 230 మంది ఎగ్జామ్ రాస్తున్నారు ఎగ్జామ్ సంబంధించిన అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు

**-2025 పరీక్షల షెడ్యూల్** మార్చి 17 నుంచి 31 వరకు పరీక్షలు జరుగనున్నాయి 17న ఫస్ట్ లాంగ్వేజ్ 19న సెకండ్ లాంగ్వేజ్ 21న ఇంగ్లీష్ 24న మ్యాథ్స్ 26న ఫిజిక్స్ 28న బయోలజీ 31న సోషల్ పరీక్షలు జరగనున్నాయి. **సమయం: ఉదయం 9.30-12.45 మార్చి 17 నుంచి 31 వరకు పరీక్షలు జరుగనున్నాయి** 17న ఫస్ట్ లాంగ్వేజ్ 19న సెకండ్ లాంగ్వేజ్ 21న ఇంగ్లీష్ 24న మ్యాథ్స్ 26న ఫిజిక్స్ 28న బయోలజీ 31న సోషల్ పరీక్షలు జరగనున్నాయి.

**సమయం: ఉదయం 9.30-12.45**

## అమూల్య రాజు(14)పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్




**పాములపాడు మార్చి 16 పల్లె వెలుగు :-** పాములపాడు మండలంలోని,గుండాలనట్టు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆవుల.ఆనంద్, ఆవుల.కళ్యాణి ల కుమారుడు %శ్రీ%అమూల్య రాజు (14) బానకచర్ల ప్రభుత్వ ఎంపీయుపిస్కూల్ లో 8 వ తరగతి చదువుతున్నాడు. ఈ బాలుడు నిన్న స్కూల్ ముగిసిన తదనంతరం ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు తెలుగు గంగ కాలువలో పడి మ ృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు వెంటనే స్పందించి, తన తల్లి వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ ద్వారా బాలుడి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరం, దుఃఖించవలసిన విషయం అని మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టేకూరి.రామ సుబ్బమ్మ గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ) ఆర్లాడే,మాజీ ఎంపీటీసీ శివ కుమార్,సోమని నాయక్ హరిక్రిష? నాయక్,అబ్రహం,స్వాములు,రాము నాయక్,రాధ క ృష?,గాడ్ల భాస్కర్,నెత్తికొప్పుల రత్నాకర్,వేమారెడ్డి,జనసేన శేషు,బోనపల్లె వినయ్,బొమ్మ రాజేష్,యువరాజు,నెత్తికొప్పుల సంపత్,విశ్వనాథం, పాల్గొన్నారు.

## విద్యార్థులూ..ఆల్ ద బెస్ట్

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా




**కర్నూలు, పల్లె వెలుగు .......**విద్యార్థులూ..ఆల్ ద బెస్ట్లి అని పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శు భాకాంక్షలు తెలియజేశారు.. "మీ ఉజ్వల భవిష్యత్తుకు మొదటి మెట్టు ఈ పదవ తరగతి.. ఖచ్చితంగా పాస్ అవుతాం అని పాజిటివ్ థింకింగ్ తో పరీక్షలు రాయండి..ఎలాంటి ఒత్తిడికి గురి కావొద్దు.. భయం వద్దు..ఆందోళన చెందవద్దు..ప్రశాంతంగా పరీక్షలు రాయండి..లక్ష్యాన్ని చేరుకోవాలన్న పట్టుదలతో విజయం సాధించండి.. మీరందరూ ఈ పరీక్షల్లో పాస్ అవుతారని నమ్మకం నాకుంది.. మీరు కూడా నమ్మండి.. పరీక్షలు చక్కగా రాయండి.. మంచి ఫలితాలను సాధిం చాలని ఆకాంక్షిస్తున్నా..నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నా.. మీ అందరికీ హ ృదయపూర్వక శుభాకాంక్షలు" అని జిల్లా కలెక్టర్ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు లిఆల్ ద బెస్ట్ విషెస్ తెలిపారు..

## 10 వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144



**అనంతపురం మార్చ్ 16 పల్లె వెలుగు**

పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పట్టిస్తే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రం లో కి తీసుకెళ్లకుండగా తనిఖీలు నిర్వహించబోతున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద144 విధించబోతున్నామని, ప్రత్యేక పోలీసు బ ృందాలతో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామని పత్రిక ముఖంగా తెలియజేశారు

# అమరజీవి త్యాగం అందరికీ ఆదర్శనీయం

### పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

**కడప, చీఫ్ బ్యూరో మార్చి 16 : పల్లె వెలుగు** ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభ జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. అప్పట్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం వరుసగా 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, చివరికి జాతికోసం ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. అంతటి మహోన్నత, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ అమరజీవి త్యాగాన్ని ఈ రోజు తెలుగువారందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం గతంలో ఎంతోమంది ప్రాణాలర్పించారన్నారు. జాతి గౌరవం కోసం వారి జీవితాలను ఫణంగా పెట్టిన మహనీయుల సేవలను మననం చేసుకుంటూ, ఈ తరం సమాజానికి స్ఫూర్తిని ఇచ్చేటందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి సంస్మరణ సభలను నిర్వహించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. దృఢ సంకల్పం, ఉన్నతాశయం, అకుంఠిత కార్యదీక్ష, నిబద్ధత, సమయ స్ఫూర్తి... వంటి అత్యున్నత విలువలకు అమరజీవి పొట్టిశ్రీరాములు నిలువెత్తు నిదర్శనం అన్నారు. విధినిర్వహణలో ప్రతి ఉద్యోగికి ఆయన అత్యున్నత విలువలు స్ఫూర్తిదాయకం అన్నారు. తన 25వ సంవత్సరంలో పొట్టి శ్రీరాములు భార్య చనిపోవడంతో జీవితం పై విరక్తి కలిగి తన ఆస్తి మొత్తం అన్నదమ్ములకు ఇచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహా త్యాగి అన్నారు. 1930 సంవత్సరంలో సత్యాగ్రహంలో పాల్గొని ఆయన జైలు జీవితాన్ని కూడా అనుభవించారన్నారు. ఒకానొక సందర్భంలో మహాత్మా గాంధీ పొట్టిశ్రీరాములు గురించి ప్రస్తావిస్తూ.. "దేశం నలుమూలలా పొట్టి శ్రీరాములు లాంటి మానవత్వం ఉన్న వారు ఉంటే చాలు మన దేశాన్ని సమున్నత స్థానంలో,



అత్యున్నత విలువలు నింపగలను" అనే ధీమాను వ్యక్తం చేశారంటే.. ఆయన ఎంతటి ఆశయ సాధకులో ప్రస్ఫుటమవుతోందన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం.. ప్రత్యేక రాష్ట్రం కావాలని గాంధేయ మార్గంలో పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమర జీవి త్యాగాన్ని ఈ తరం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి ముందుగా.. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి డీఆర్వోతో పాటు పలువురు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఈడి రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నెహ్రూ నగర్ గ్రామంలో స్మశానవాటిక కు స్థలం కేటాయించాలి : సిపిఎం

**చనిపోతే పూడ్చి పెట్టేందుకు**

**ఆరు అడుగులు స్థలం లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు.**



**నందికొట్కూరు/నెహ్రూ నగర్ మార్చి 16 పల్లె వెలుగు** పగిడాల మండల పరిధిలోని వివిధ గ్రామాలు 1981లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం కోల్పోయిన ముప్పు గ్రామాలకు స్మశాన స్థలాలు లేక త్రివ ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం మండల కన్వీనర్ పి, పక్కిరి సాహెబ్ అన్నారు, ఆదివారం మండలంలోని నెహ్రు నగర్ గ్రామంలో సిపిఎం నాయకులు ఈశ్వరమ్మ, లక్ష్మన్న ,కుమ్మరి ఎర్రన్న, కలిసి ప్రజా చైతన్య యాత్ర పేరుతో సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పీ,పక్కిరి సాహెబ్ మాట్లాడుతూ, శ్రీశైలం ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోయి 44 సంవత్సరాలు కావస్తున్న గ్రామ ప్రజలు పొలాలు గాని, ఆస్తులు గాని అడగడం లేదని చనిపోతే పూడ్చ పెట్టేందుకు ఆరు అడుగుల స్థలం కు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ముప్పు ప్రాంత గ్రామాలలో స్మశాన స్థలాలు లేక కేసీ కెనాల్ గట్లు, ముప్పు ప్రాంతాలలో చనిపోయిన వారిని పూడ్చి పెడుతున్నామని పూడ్చిన చోటే పూడ్చడం వల్ల ఎముకలు బయట పడుతున్నాయని వారు తెలిపారు, అలాగే ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని, అలాగే బస్టాండ్ ఆవరణంలో బాత్రూంలో లేక కొత్తగా వచ్చిన మహిళలు ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. అలాగే రేషన్ డీలర్లు రెండు నెలల నుండి రేషన్ బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు, చాలా చోట్ల పైప్ లైన్ మార్చాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం 20,000 రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం పేరుతో ఇవ్వలేదన్నారు, గ్రామంలో జరిగే సంత మార్కెట్ మెయిన్ రోడ్డు కావడంతో ఎద్దుల బండ్లు, ఆటోలు, టూ వీలర్ వెళ్లడానికి త్రివర ఇబ్బందులకు గురవుతున్నరన్నారు. ఎల్లమ్మ బావి దగ్గర అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలనీ,ఏప్రిల్ చివరి వరకు రైతన్నల కోసం వ్యవసాయ సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే అధికారులు స్పందించి పరిష్కరించాలని వారు కోరారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమీకరించి సచివాలయాల ముందు, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో వెంకట్రాముడు, నాగేష్ ,మధు ,మదిలేటి, శాంతన్న ,టి బాబు, వెంకటేశ్వర్లు ,పాల్గొన్నారు .

## ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి.



**కొలిమిగుండ్ల పల్లె వెలుగు:-** కొలిమిగుండ్ల పల్లె వెలుగు న్యూస్ ప్రతినిధి :-రాష్ట్ర పెట్టుబడి మౌలిక శాఖ, మంత్రివర్యులు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం నాడు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ప్రారంభించడం జరిగినది. వివరాల్లోకి వెళితే గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు 2019 సం " నాటికి ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు మంచి త్రాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ఆలోచించి కలిమిగుండ్లలో ఎన్టీఆర్ కాలనీలో ఎన్టీఆర్ సుజల స్రవంతి అనే పథకాన్ని (మదర్ హౌస్) ని ఇక్కడ నిర్మించడం జరిగినది. అంతేకాకుండా ఇక్కడి నుండి త్రాగు నీటిని సరఫరా చేయడం కొరకు (6)ఆరు ట్రాక్టర్లను మంజూరు చేయడం జరిగినది. ఈ ట్రాక్టర్ల సహాయంతో మదర్ హౌస్ ప్లాంట్ నుండి 26 గ్రామాలకు గ్రామాలలోని మినీ మినరల్ ట్యాంక్ లు నిర్మించి.త్రాగు నీటిని సరఫరా చేయడం జరిగింది. కానీ అదే సమయంలో 2019 సంవత్సరంలో ఎన్నికలు రావడం చేత ఈ ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ప్రారంభించడాన్ని నిలిపివేయడం జరిగినది. తరువాత వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని గ్రామీణ ప్రాంతాలకు నీటి సరఫరా చేయడం గాలికొ దిలేసి, ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని వదిలిపెట్టడం జరిగింది. నేడు మన కూటమి ప్రభుత్వం వచ్చిన సందర్భంలో ఈ ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా వీటిని సరఫరా చేయడం కోసం ఈరోజు మళ్లీ పునర్ ప్రారంభించడం జరిగినది. అదేవిధంగా ప్రపంచాలే మన ఆంధ్రప్రదేశ్ వైపు చూడడం ప్రారంభం మొదలు కానుంది ఎందుకంటే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువతను దృష్టిలో పెట్టుకొని అనేక పెట్టుబడులను, మల్టీ కంపెనీలను, తీసుకురావడమే కాకుండా మనదేశంలో సముద్ర తీరా ప్రాంతం ఉన్న రాష్ట్రాలలో మొదటిది గుజరాత్, తర్వాత మన ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి, అదేవిధంగా మన సముద్ర తీరాలను కూడా వివిధ రకములైన పోర్టులను నిర్మించి మన రాష్ట్రానికి దిగుమతులను కూడా ఇతర దేశాల నుంచి ఇక్కడ దిగుమతి చేసుకునే విధంగా నిర్మించడం జరుగుతుంది. అంతేకాకుండా ఎన్నికలలో భాగంగా చెప్పిన విధంగా తల్లికి వందనం అనే పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారికి అందరికీ ఈ పథకాన్ని అందించడం జరుగుతుంది అది కూడా త్వరలోనే ఆ పథకాన్ని వేస్తామని రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొలిమిగుండ్ల మండల మూలే రామేశ్వర రెడ్డీ, కనకాద్రిపల్లె విఆర్ లక్ష్మిరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, బిజ్జం భాస్కర్ రెడ్డి, అందే రాము, చిన్నపురెడ్డి, బొట్టు స్వామి, మంద విజయ్ కుమార్, నాగేశ్వర్ రెడ్డి, ఉలవల ప్రసాదు, ప్రభుత్వ అధికారులు మండల ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు, పోలీస్ అధికారులు, మొదలగు పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

**మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములులి**

**పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం**

**అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**





**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి 16: పల్లె వెలుగు** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో శ్రీరాములు నిస్వార్ధ పోరాటయోధునిగా గాంధీజీ నుంచి ప్రశంసలు అందుకున్నారన్నారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగంతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అదే పునాది అయ్యిందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,బి సి కార్పొరేషన్ ఇడి ఎన్.పుష్పాలత,సెట్ వెల్ సీఈవో కె.ప్రభాకరరావు, డి ఆర్ డి ఎ పిడి ఆర్.విజయరాజు, డి యం హెచ్ వో మాలిని,డీపీఆర్వో ఆర్ వి ఏస్ రామచంద్రరావు,పలువురు అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# జాతి కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులు అమరజీవి

### నగరపోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు

**విజయవాడ చీఫ్ బ్యూరో మార్చి 16పల్లె వెలుగు** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖరబాబు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతిని పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర బాబు ఐపీఎస్ గారు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ..... ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషిచేసిన కృషివలుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస మార్గాలలో పయనిస్తూ, మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారి కష్టాలకు చెలించి భాష ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి అమరులయ్యారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కన్నా తన ప్రాణమేమీ ఎక్కువ కాదని నిరాహార దీక్ష చేపట్టి మరణించగా, మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించారు. అలాంటి మహనీయుని స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపుకొని వారి బాటలో పయనిస్తూ, లక్ష్యాలను సాధించాలని పోలీస్ కమిషనర్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ గారితో పాటు సి. ఎస్. బి. ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు



## కలెక్టర్ కార్యాలయంలో అమర జీవి పొట్టి శ్రీరాములు కి ఘన నివాళి

**అనంతపురం (అర్బన) మార్చి 16 పల్లె వెలుగు** అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరి జీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, డి ఆర్ ఓ మనోలా బి సి కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఆర్టీసీ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ని వాళలు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు.



## అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని విగ్రహాని ఆహ్వానించిన గోవింద పల్లె ప్రజలు.

**సిరివెళ్ల పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని గోవింద పల్లి గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏడు రోజులు జరిగే శ్రీరామ జయరామ నామ యజ్ఞసప్తాహం సందర్భంగా అయోధ్యలో తయారై వచ్చినటువంటి రాముని విగ్రహంకు గోవిందపల్లి గ్రామానికి చేరుకున్నసందర్భంగా గోవిందపల్లి ప్రజలు మేళతాళాలతో కోలాటంతో ఊరేగింపుతో స్థానిక రామాలయం వరకు తీసుకెళ్లారు. అక్కడ 7 రోజులు జరిగే శ్రీరామ జయరామ నామ యజ్ఞ సప్తాహం సందర్భంగా ఇక్కడే ఉంటుందని విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వైవి రామయ్య తెలిపారు. ఈ ఏడు రోజులపాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ కూడా పూజలు చేయచ్చని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సిరివెళ్ల ప్రఖండ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కృషా?రెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, భజన భాస్కర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి, రమణ, పార్వతీశం, చంద్ర తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములుకి భారతరత్న వచ్చేందుకు కృషి చేస్తా..

### రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు పల్లె వెలుగు...** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజలందరూ నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. తెలుగు ప్రజలంతా కలిసి ఉండాలని ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆయన జీవితం త్యాగం చేశారన్నారు. నేటి యువతకి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోరిక మేరకు పొట్టి శ్రీరాములుకి భారతరత్న వచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ప్రజల విన్నపాన్ని సీఎం



చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తర్తూర్ జాతర రంగనాథ స్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం



**జాతరలో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేయవద్దు... ఎమ్మెల్యే గిత్త.**

**రాయలసీమ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల హాజరు.**

**జూపాడుబంగ్లా మార్చి 16 పల్లె వెలుగు** రాయలసీమలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య నూతన ఆలయ కమిటీ సభ్యులను ,దేవాదాయ శాఖ అధికారులను, పోలీస్ అధికారులను ఆదేశించారు . నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి జాతర సందర్భంగా నూతన ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గా మందడి నారాయణరెడ్డి, సభ్యులుగా ప్రభావతమ్మ ,లక్ష్మీదేవి ,వెంకటేశ్వర్లు ,పరమేశ్వరయ్య ,వెంకట సుబ్బమ్మ , సుబ్బన్న లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన తర్తూ ర్ జాతర జాతరలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆయన అన్నారు. వృషభాల తో పాటు వ్యవసాయ సంబంధమైన వస్తువుల కొనుగోలుకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారని ఆయన అన్నారు. ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, స్థానిక నాయకులు రమణారెడ్డి , పీఎం రామ్మోహన్ రెడ్డి, జమ్మన్న, పగిడ్యాల మండల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి ,బ్రహ్మయ్య, జూపాడుబంగ్లా టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ వెంకటేశ్వర్ల యాదవ్, కృషా?రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, హనుమంత రెడ్డి, మద్దూర్ సుధాకర్, రవి కుమార్ యాదవ్, లక్ష్మణ గౌడు, శేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటరమణారెడ్డి, దొరబాబు రెడ్డి, మాధవరం ప్రకాశం, దేవ సాయం, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గిత్త జయసూర్య శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందికొట్కూరు రూరల్ సీఐ టి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఎస్సై లక్ష్మి నారాయణ గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



# ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురు ప్రసాద్ ని సస్పెండ్ చేయాలి. డివైఎఫ్ఐ డిమాండ్


**జమ్మలమడుగు పల్లె వెలుగు పత్రికా ప్రతినిధి మార్చి 16** జమ్మలమడుగు ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురుప్రసాద్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేయాలని %ణ్ఖీ×% జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్ తెలిపారు.ఆదివారం నాడు స్థానిక కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు రోజులు క్రితం జమ్మలమడుగు లోని ఎస్సి కాలేజి హాస్టల్ నందు డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని ఇందులో సంభందిత హాస్టల్ వార్డెన్, పర్యవేక్షణాధికారిగా %ఖుంషీ% గురుప్రసాద్ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని అన్నారు.గతంలో ఇక్కడ %ఖుంషీ% కార్యాలయం వుండేదని అప్పుడు అధికారి నిత్య పర్యవేక్షణ జరిగేదని.ఇప్పుడు ఇక్కడవున్న ఆఫీసు ప్రొద్దుటూరులో ఏర్పాటు చేశారని అన్నారు.%ఖుంషీ% ఎప్పుడు వస్తారో,రారో కూడా ఎవ్వరికీ తెలియదని అన్నారు.%ఖుంషీ% గా వున్న గురుప్రసాద్ హాస్టల్స్ నీ పర్యవేక్షణ చేయకుండా ప్రొద్దుటూరులో పరిమితమై ఇక్కడ చుట్టపు చూపులగా వస్తూ వెళ్తున్నడని అన్నారు.గతంలో ఎస్సి కాలేజి హాస్టల్ నందు ఇద్దరు అమ్మాయిలు ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డారని అప్పుడే ఈయన వార్డెన్ ప్రభావతి పై చర్యలు తీసుకొని వుంటే ఇప్పుడు ఈవిధంగా జరిగేది కాదని అధికారులకు తప్పుడు నివేదికలు ఇచ్చి వార్డెన్ కు అండగా నిలిచాడు అన్నారు.ఆయన నిర్లక్ష్యం ఇప్పుడు ఒక ప్రాణం పోయిందని అన్నారు. కేవలం అధికారులు వార్డెన్ అందులో పనిచేసే వర్కర్లను సస్పెండ్ చేయడం కాదని విధులు పట్ల నిర్లక్ష్యంగా వహించిన ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురు ప్రసాద్ పైన ఉన్న చట్టపరమైన చర్యలు తీసుకొని అతని సస్పెండ్



చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయనపై రేపు కలెక్టర్ గారికి ఫిర్యాదు కూడా చేయబోతున్నామని తెలిపారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు సుబహాన్ సభ్యులు యాసిన్ పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు.

## టిడిపి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 16** అందరూ చక్కగా పరీక్షలు రాయాలని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోండి. ఎటువంటి ఒత్తిడికి గురికావద్దు. ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం ఇది. ప్రశాంతంగా ఉండండి. సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి చేయండి. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, సౌకర్యాలు ఏర్పాటు చేసాం. విజయీభవ.. టీమ్.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం మార్చి 16(పల్లె వెలుగు )**దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) (16.03.2025) పి. మానసతేజ మరియు వారి బ ృందం, విజయవాడ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయన ృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో ఆనంద నర్తన గణపతిం, శంకరశ్రీగిరి, ఓం నమఃశివాయ, శివతాండవం తదితర గీతాలకు మానసతేజ, సాత్విక, యోగిత, మహేష్ తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# స్థానిక సమస్యలు పరిష్కరించడంలో అధికారుల విఫలం: సిపిఎం



**కొత్తపల్లి: ( పల్లె వెలుగు )** స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న భూముల ఆన్లైన్ సమస్యలు, ఇళ్ల స్థలాలు,రేషన్ కార్డులు, రోడ్లు మంచినీళ్లు తదితర సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు నాయకులు సంజీవ రాయుడు సింగరాజుపల్లి శాఖ కార్యదర్శిదాసు విమర్శించారు ఆదివారం నాడు సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సింగరాజు పల్లి గ్రామంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఒకరి సాగుభూమిని మరొక రైతు పేరుతో రెవెన్యూ అధికారులు ఆన్లైన్లో తప్పుల తడకగా నమోదు చేశారు కొంతమంది అనుభవంలో ఉన్నప్పటికీ వారి పేర్లు రెవెన్యూ అధికారులు ఆన్లైన్ రికార్డుల్లో నమోదు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు శివపురం ఎత్తిపోతల పథకం ద్వారా అందించే సాగునీళ్ళు దళితుల భూములకు రావడం లేదు కొత్త డీసీలు ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా దళిత రైతులు అడుగుతున్నప్పటికీ అధికారుల చెవికెక్కడం లేదు అని విమర్శించారు గ్రామంలో అనేకమందికి ఇళ్ల స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురం ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నారు గత ప్రభుత్వం ఐదు కిలోమీటర్ల దూరంలోని పెద్ద గుమ్మడాపురం దగ్గర ఫారెస్ట్ ను అనుకొని ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆ ఇళ్ల మాకు వద్దు అంటూ గతంలోనే రెవెన్యూ అధికారులకు తిరిగి పట్టాలను లబ్ధిదారులు ఇచ్చినప్పటికీస్థానికంగా సింగరాజు పల్లి గ్రామంలో ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు గ్రామంలో కొత్తగా కొన్ని సిసి రోడ్లు వేసినప్పటికీ ఇంకా అనేక కాలనీలలో సిసి రోడ్లు వేయాల్సిన అవసరం ఉందన్నారు ఇప్పటికైనా గ్రామంలో మౌలిక సమస్యలను పరిష్కరించాలని రెవిన్యూ అధికారులు తప్పులు తడకగా నమోదు చేసినటువంటి భూముల ఆన్లైన్ సమస్యలను పరిష్కరించాలని అనుభవంలో ఉన్న రైతులను ఆన్లైన్లో నమోదు చేయాలని ఎస్సీల భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొత్త డీసీలను ఏర్పాటు చేసి సాగునీరు ఇవ్వాలని స్థానికంగా సింగరాజు పల్లెలోనే ఇళ్ల స్థలాలు లేని వారందరికీ మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేసి 5 లక్షల రూపాయలతో పక్కా గ ృహాలు నిర్మించాలని,సిసి రోడ్డును పూర్తి చేయాలని గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏసన్న దేవకుమార్ పి శేఖర్ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైల మల్లన్న భక్తులకు గమనిక



**శ్రీశైలం మార్చి 16(పల్లె వెలుగు**శ్రీశైలంలో దేవస్థానం వసతిని ముందస్తుగా రిజర్వు చేసుకునేందుకు మరియు ఆయా ఆర్జితసేవలను, దర్శనం టికెట్లను ముందస్తుగా పొందేందుకు దేవస్థానం ఆన్లైన్ విధానాన్ని రూపొందించింది. వసతిని ఆన్లైన్ రిజర్వు చేసుకునేందుకు మరియు అన్ని ఆర్జితసేవా టికెట్లు, శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం టికెట్లు, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం మొదలైన అన్నిటికెట్లను ఆన్లైన్లో పొందేందుకు భక్తులు దేవస్థానం అధికారిక వెబ్సైట్ %షషష.ంతీఱఅఖఅశ్రీశ్రీఖనవఝుర్ష్ఖుఅఖఎ.శీతీస్త్ర% లేదా దేవదాయశాఖ అధికారిక వెబ్సైట్ %షషష.ఖజ్ఞవఎజూశ్రీవం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% లను మాత్రమే వినియోగించుకోవలసినదిగా కోరుతున్నాము. దేవస్థాన మరియు దేవదాయశాఖా వెబ్సైట్ కాకుండా భక్తులు ఇతర నకిలీ వెబ్సైట్లను నమ్మి మోసపోవద్దని తెలియజేస్తున్నాం. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 /53 / లను సంప్రదించవచ్చును.

# డయల్ యువర్ కమిషనర్ మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 16 పల్లె వెలుగు** డయల్ యువర్ కమిషనర్ మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 17 సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాదులు ఇచ్చే వారి కోసం ఉదయం 10:30 నుండి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# బెల్లం నిర్వహిస్తే.

## చట్టపరమైన చర్యలు.. సీఐ రాము,

### 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న సీఐ రాము,



**ఆత్మకూరు మార్చి 16పల్లె వెలుగు** పట్టణంలోని ఏకలవ్య నగర్, ఏబీఎం పాలెం, తదితర ప్రాంతాల్లో బెల్ట్ షాపులపై సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు, ఈ సందరరేగా సీఐ రాము మాట్లాడుతూ ఆదివారం ఎస్పీ, డిఎస్పి,ఆదేశాల మేరకు పట్టణములో వివిధ ప్రాంతాలలో దాడులు నిర్వహించారు, చట్ట విరుద్ధంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తప్పవని సిఐ రాము హెచ్చరించారు, ఏబీ ఎం పాలెం కు చెందిన పిట్ల శ్రీదేవి వద్ద 12 క్వార్టర్ల సీసాలు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు, అలాగే వడ్డే శివలక్ష్మి వద్ద 5 మద్యం సీసాలు సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు, బెల్టు షాపు నిర్వహించడం చట్ట విరుద్ధమని బెల్టు నిర్వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు,

# పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మనీయం రాష్ట మంత్రి నిమ్మల రామనాయుడు



**పాలకొల్లు చీఫ్ బ్యూరో మార్చి 16పల్లె వెలుగు** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మనీయమని నిమ్మల రామానాయుడు అన్నారు పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకొని పాలకొల్లు లోగాంధీ బొమ్మ సెంటర్ వద్ద పొట్టి శ్రీరాములు అయన విగ్రహానికి పూలమాల వేసి మంత్రి నిమ్మల రామానాయుడు మరియు మాజీఎమ్మెల్సీ మాజీ ప్రభుత్వ విప్ అంగర ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు తెలుగు వారి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన ప్రాణ త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు

# వ్యవసాయ కార్యాలయంలో ఈ ప్రమాదం



**ఉరవకొండ ( అనంతపురం జిల్లా మార్చి 16 పల్లె వెలుగు** ఉరవకొండ పట్టణంలోని సంచాలకుల ( ఏ.డి. ఏ ) కార్యాలయంలో ఆదివారం అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదంలో కార్యాలయంలో ఉన్న అన్ని ఫైల్స్ కాలి బూడిద అయ్యాయి. కొందరు స్థానికులు గమనించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. చెత్తకు నిప్పు పెట్టడంతోనే మంటలు కార్యాలయానికి వ్యాపించాయని తెలియజేశారు. ఇది నిజంగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన లేక కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం కావాలని నిప్పు పెట్టారా? అన్నది, పోలీసు దర్యాప్తులో తేలాల్సిన నిజం.

# పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం మార్చి 16 పల్లె వెలుగు**లోకకల్యాణంకోసం దేవస్థానం (16.03.2025) రాత్రి శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కాల సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది... అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది



# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి....

## ఎంఈఓ బాలాజీ నాయక్,



**ఆత్మకూరు మార్చి16 పల్లె వెలుగు** పదవ తరగతి పరీక్షలు ఈనెల 17 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, 10 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 17 నుంచి 31వ తేదీ వరకు పది పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని 7, సెంటర్లలో 10 పరీక్షలు నిర్వహిస్తా మన్నారు, పరీక్షలను పరివేక్షించేందుకు.7 మంది చీప్ లను నియమించడం జరిగిందన్నారు, 10 పరీక్షలకు 1500, మంది హాజరు కానుండగా 271, మంది ఓపెన్ 10 పరీక్షలు రాయనున్నారన్నారని, ప్రభుత్వ ఉన్నత పాఠ శాల, బాలికల ఉన్నత పాఠశాల, పద్మావతి పాఠశాలల్లో పరీక్షలు రాస్తారన్నారు, విద్యార్థులు నిరీ?త సమయంలో గానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా సర్వం సిద్ధం చేశామని అన్నారు,

# 20 ఏళ్ల కిందట తప్పిపోయి... ఇన్నాళ్లకు కుటుంబ సభ్యులను కలుసుకున్న వృద్ధుడు

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన అప్పారావు అనే వ ృద్ధుడు 20 ఏళ్ల కిందట తప్పిపోయి, అధికారుల చొరవతో ఇన్నాళ్లకు మళ్లీ తన కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆ వ ృద్ధుడ్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అప్పారావు 20 ఏళ్ల కిందట తమిళనాడులో రైల్వే స్టేషన్ లో తప్పిపోయాడు. రైలు దిగిన అప్పారావు, రైలు వెళ్లిపోవడంతో అక్కడే చిక్కుకుపోయాడు. నిరక్షరాస్యుడైన అప్పారావు, ఎటు వెళ్లాలో తెలియక, తమిళనాడులోనే ఓ రైతు వద్ద గొర్రెల కాపరిగా పనిలో చేరాడు. తన కుటుంబ సభ్యులను కలుసుకోవడం అతడి శక్తికి మించిన పనైంది. దాంతో ఆ ఆశలు వదిలేసి, ఆ రైతు వద్ద వెట్టిచాకిరీలో కొనసాగాడు. కాగా, జనవరిలో తమిళనాడులో అధికారులు కూలీల వివరాలు సేకరిస్తుండగా, అప్పారావు వ్యవహారం బయటపడింది. వారు అప్పారావు తప్పిపోయిన విషయాన్ని ఏపీ అధికారులకు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్... అప్పారావు విషయాన్ని అతడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అప్పారావును తమిళనాడు నుంచి తీసుకువచ్చి కుమార్తె సాయమ్మకు అప్పగించారు. అటు, అప్పారావుతో వెట్టిచాకిరీ చేయించుకున్న రైతు నుంచి తమిళనాడు ప్రభుత్వం రూ.2 లక్షలు వసూలు చేసింది. ఆ మొత్తానికి మరో రూ.30 వేలు కలిపి మొత్తం రూ.2.30 లక్షల చెక్ ను అప్పారావుకు అందజేసింది.

రెండు దశాబ్దాల తర్వాత తండ్రిని కలవడం ఆనందంగా ఉందని అప్పారావు కుమార్తె సాయమ్మ వెల్లడించింది.

# ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన రెహమాన్

అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన ఏఆర్ రెహమాన్ కోలుకున్నారని, మధ్యాహ్నం ఆయనను డిశ్చార్జి చేశామని చెన్నై అపోలో వైద్యులు ప్రకటించారు. ఈమేరకు అపోలో మేనేజ్ మెంట్ మీడియాకు ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం రాత్రి అస్వస్థతకు గురైన ఏఆర్ రెహమాన్ ను ఆయన కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. ఛాతి నొప్పితో బాధపడుతున్న రెహమాన్ ను అపోలో స్పెషలిస్టుల వైద్య బ ృందం పరీక్షించింది.

గ్యాస్ట్రిక్ ట్రబుల్, డీహైడ్రేషన్ కారణంగా రెహమాన్ అస్వస్థతకు గురయ్యారని తేల్చింది. చికిత్స తర్వాత రెహమాన్ కోలుకున్నారని, మధ్యాహ్నం ఆయనను డిశ్చార్జి చేసి ఇంటికి పంపించామని వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం రెహమాన్ ఆరోగ్యంగానే ఉన్నట్లు ఆయన సోదరి రిహానా వెల్లడించారు.

# చాగలమర్రి ఇంటర్ కళాశాలలో ఎలాంటి మాస్ కాపింగ్ జరగలేదు

## స్పందించిన కళాశాల ప్రిన్సిపల్ ఓబులేసు , యాజమాన్యం



పల్లె వెలుగు /చాగలమర్రి న్యూస్ : ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షల్లో మాస్ కాపింగ్ జరిగిందని ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని చూసి కళాశాల యాజమాన్యం స్పందించింది.ఎన్నో సంవత్సరాల చరిత్రాత్మకం అనుభవం కలిగిన శ్రీ వాసవి ఇంటర్ కళాశాల ఆనాడు 1979సంవత్సరంలో స్థాపించి దాదాపుగా 46 సంవత్సరాలు అనుభవం కలిగిన కళాశాల అని ఇలాంటి కళాశాలలో చదివిన విద్యార్థులు మంచిగా మార్కులు తెచ్చుకొని ఉన్నత స్థాయిలో గొప్పగా ఎదిగారని తేల్చి చెప్పారు.ఆనాడు శ్రీ వాసవి విద్యా సమాజం సభ్యులు కళాశాలకు ఎంతో క ృషి చేశారని నేటికీ సేవా దృక్పథంతో ముందుకు అడుగులు వేస్తూ అనుభవం గల అధ్యాపకులతో శ్రీచైతన్య , నారాయణ కళాశాలల దీటుగా ఉన్నతమైన మార్కులు తెచ్చుకునేల ప్రతి ఒక్క విద్యార్థుల్లో వారి ట్యాలెంట్ గుర్తించి వారికి ఉద్యోగావకాశాలు కలిపిస్తున్నటువంటి కళాశాల శ్రీ వాసవి ఇంటర్ కళాశాల అని తెలిపారు.అలాంటి కళాశాల పై కొందరు నిందలు మోపి , కొన్ని దుష్ప్రచారాలు చేసి ఈ కాలేజీలో ఎలాంటి అడ్మిషన్లు జరగకుండా చేయాలని ప్రయత్నిస్తూ మాస్ కాపీయింగ్ జరిగిందంటూ నిందలు మోపుతున్నారని ఓ పత్రికలో వచ్చిన వార్త కథనాలను చూసి కళాశాల యాజమాన్యం స్పందించి ఖండించింది.ఎన్నడూ లేని విధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఇలాంటి కళాశాలను తప్పు పట్టించి వారి కాలేజీల్లో చేరేలా చేయాలని కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.కాలేజి యాజమాన్యం స్పందించి శ్రీ వాసవి ఇంటర్ కాలేజి పై ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దే విధంగా క ృషి చేస్తామని కళాశాల యాజమాన్యం తెలియజేశారు.ఇలాంటి కళాశాలలో మాస్ కాపింగ్ జరిగిందని తప్పుడు మాటలు చెప్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్న వాళ్ళను ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత ప్రయాణం.



పాములపాడు మార్చు 16 పల్లె వెలుగు –ఈరోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందని, విద్యార్థులందరికి ఆల్ ది బెస్ట్ అని పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %ఽ% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు అన్నారు ఈ సందరరేగా అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఈరోజు నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయని, ఈ పరీక్షల సమయము ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలు మొత్తం 16 రోజులు కొనసాగుతాయని, రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షలకు 6,49,275 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,450 పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కేంద్రాల దగ్గర విద్యార్థుల సౌకర్యార్థం మంచినీళ్లు, వైద్య సదుపాయం, లెట్రిన్ బాత్రూమ్స్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ అధికారులు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారన్నారు. విద్యార్థులు పదవ తరగతి హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడానికి అనుమతి ఇచ్చారన్నారు. 10వ తరగతి ఫలితాలే జీవితంలో ఉన్నత చదువుకు తొలి మెట్టు. మీరందరూ పరీక్ష హాల్ కు ముందుగానే చేరుకోండి అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాలను, ఉపాధ్యాయుల శ్రమను, మీ భవిష్యత్తును గుర్తు చేసుకుని ఎలాగైతే పరీక్షలకు సన్నద్ధమయ్యారో అదే విధంగా పరీక్షలు ఎలాంటి ఒడిదుడుకులకు, ఒత్తిళ్లకు లోను కాకుండా ప్రశాంతంగా, నిరభయంగా రాయండి అని అన్నారు. అందరూ విద్యార్థులకు మరోమారు ఆల్ ది బెస్ట్ అని వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు అన్నారు.

# చాగలమర్రి మండల ఆర్యవైశ్య సంఘానికి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మదల్లపల్లె లక్ష్మీనారాయణ



పల్లె వెలుగు బీ చాగలమర్రి న్యూస్ : నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి కరుణా కటాక్షలతో శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు.ఆయనకి ఆర్యవైశ్య సభ్యులందరూ క ృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా 2025వ సంవత్సరంలో ఆర్యవైశ్య సభ నూతన కమిటీ అధ్యక్షుడిగా మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ఉపాధ్యక్షులు క ృష?ం శివ ప్రసాద్ , తొమ్మండ్రు మల్లిఖార్జున , ధర్మకర్త : వంకధార లక్ష్మణ బాబు , కార్యదర్శి : కూరపాటి వరప్రసాద్ , సహాయ కార్యదర్శులు : బచ్చు సుబ్రమణ్యం , మాలేపాటి వేంకటేశ్వర బాబు , ముడియం జ్వాల నరసింహులు , కోశాధికారి : తొమ్మండ్రు నాగేంద్రగుప్త , సహాయ కోశాధికారులు : సుంకు జగదీష్ కుమార్ , బచ్చు శ్రీనివాసులు , కమిటీ సభ్యులు : క ృష?ం చంద్రశేఖర్ , జూటూరు సుబ్రమణ్యం , సుంకు ఆనంద్ బాబు , తొమ్మండ్రు నాగేంద్ర కుమార్ , బచ్చు వెంకట సుబ్రమణ్యం , ఆదవేణి రవీంద్రకుమార్ , మేడా ప ృధ్వినాథ్ , గౌరవ సలహా సభ్యులు : రాచమడుగు చెంచు సుబ్బారావు గుప్త , సుంకు జనార్ధన్ రావు , వేముల పోలిశెట్టి గార్లను నూతన కార్యవర్గంగా ఏర్పాటు అయింది.నూతన కార్యవర్గం ఏర్పాటు అనంతరం ఆలయ పూజారి పుల్లెటికుర్తి రాధాక ృష? శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి హారతి ఇచ్చి విశేష పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు జూటూరు ఉదయ్ కుమార్ , కమిటీ సభ్యులు , అవోపా అధ్యక్షుడు సుంకు రాజేష్ , కమిటీ సభ్యులు , శ్రీ బుగ్గమల్లేశ్వర అన్నసత్ర అధ్యక్షుడు క ృష?ం శివ ప్రసాద్ , కమిటీ సభ్యులు , శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమాజం అధ్యక్షుడు సుంకు జనార్ధన్ రావు , కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్




మల్కాజ్గిరి పల్లె వెలుగు మార్చి 16: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో మజీద్ వారు మసీద్ దగ్గర ఏర్పాటు చేసిన ఈ ఉమర్ డయాగ్నస్టిక్ సెంటర్ ను కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి బాబు మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ వాజిద్ అలీ షాదుల్లా హుస్సేన్ మహమ్మద్ రఫీ ఎండి అస్లాం ఎండి నజీర్ నయుముద్దీన్ అబ్దుల్ లతీఫ్ ఎండి అక్తర్, గౌస్, మెహబూబ్ శ్రీనివాస్ గౌడ్ రాహుల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ, ఎంఎల్ఏ సతీమణి, నాయకులు





కేసముద్రం, మార్చి 16 పల్లె వెలుగు
కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్ లో జరిగిన కాంగ్రెస్ నాయకులు గుగులోతు సునిత-దస్రూ నాయక్ ల కుమార్తె నందిని – బాలక ృష?ల వివాహ వేడుకల్లో ఎంపి బలరాం నాయక్, ఎంఎల్ఏ సతీమణి డా.ఉమా మురళీ నాయక్ స్థానిక నాయకులతో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనవత్ రాధ, రాష్ట్ర ఓబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, చిలువేరు సమ్మయ్య గౌడ్, గుజ్జునూరి బాబురావు, విలేజ్ కేసముద్రం గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, నరేటి కొమురయ్య గౌడ్, తరాల వీరేష్, తరాల సుధాకర్, ఎల్లేందర్, సుమన్, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.





# మల్కాజ్గిరి చౌరస్తా లో జగదీశ్వర్ రెడ్డి, దిష్టి బొమ్మ దగ్నం



మల్కాజ్గిరి పల్లె వెలుగు మార్చి 16 మల్కాజ్ గిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పిలుపునిచ్చిన ప్రకారం కే టీ ఆర్, జగదీశ్వర్ రెడ్డి, ల దిష్టి బొమ్మ దగ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,నాయకులు బీ కే శ్రీనివాస్,జీవన్ రెడ్డి,గుండా నిరంజన్,పిట్టల శ్రీనివాస్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,బాబు, సత్యనారాయణ,సంపత్ రావు, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, మైనాల ప్రవీణ్,ఉమేష్ సింగ్,ఆశా, విజయ లక్ష్మి,ప్రభ,ఎస్ ఆర్ ప్రసాద్,నాగరాజు,సనాధి శంకర్,పిట్టల నాగరాజు, వెంకటేశ్వరరావు,కుట్టి శ్రీనివాస్, ఇస్తారి,కన్నా,కిషోర్, పాల్గొన్నారు.



# ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరణ.



కేసముద్రం, మార్చి 16 పల్లె వెలుగు కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మార్చి 21 నుండి 23 వరకు మహారాష్ట్ర నాందేడ్ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత రైతు కూలి సంఘం జాతీయ మూడవ మహాసభల గోడపత్రికలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కన్నంత రెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో దేశంలో రాష్ట్రంలో రైతులు, రైతు కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మూడవసారి కేంద్రంలో సంకీర? బీజెపి ప్రభుత్వం నాలుగు రైతు నల్ల చట్టాలను ఎన్నికల ముందు రద్దు చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో నేటికీ ఒక గ్యారెంటీని పూర్తిగా అమలు చేయలేక విఫలమైందన్నారు. కావున నాందేడ్ లో జరిగే జాతీయ మహాసభలకు రైతులు, రైతు కూలీలు పెద్ద ఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నిండుగా ప్రవహిస్తున్న ఎస్ఆర్ఎస్పి కాలువ నీరు.



కేసముద్రం, మార్చి 16 పల్లె వెలుగు మండ లంలోని ఎస్సారెస్పీ కాలువ నిండుగా పారుతుంది. రైతుల పంటలు ఎండుతు న్నాయని, నీరిచ్చి ఆదుకో వాలంటూ రైతులు ఎదురు చూస్తున్న వేళ, ప్రభుత్వం ఎస్ ఆర్ ఎస్ పి కాలువ ద్వారా ఆదివారం నీటిని విడుదల చేసింది. మరో రెండు, మూడు రోజులు నీరు రానున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో రికార్డు స్థాయిలో నీరు ప్రవహిస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.



# స్టేషన్ ఘణపూర్ సభలో
# మంత్రి సీతక్క ప్రసంగం ఉత్సాహభరితంగా విన్న ప్రజలు






## కడియం శ్రీహరి గారి పిలుపుతో మండు టెండను లెక్క చేయకుండా తరలివచ్చిన మహిళామణులందరికి పాదాభివందనాలు
## చెప్పింది చేయడం..చేయగలిగేదే చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి నైజం
## స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గానికి 800 కోట్లకు పైగా నిధులిచ్చిన అభివృద్ధి ప్రధాత సీఎం రేవంత్ రెడ్డి

**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 16పల్లె వెలుగు** కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉపాధి, ఉద్యోగాలు కల్పించడం కాంగ్రెస్ అంటేనే అన్ని రంగాల్లో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం కాంగ్రెస్ అంటేనే పేదలకు కూడు గూడు ఇవ్వడం వీటన్నింటిని రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేరవేస్తోంది అని మంత్రి సీతక్క మాట్లాడారు. తెలంగాణ వస్తే ఇంటింటికో ఉద్యోగం అని టీఆర్ఎస్ రంగుల ప్రపంచాన్ని చూపింది బీఆర్ఎస్ 10 ఏండ్లలో 84 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు

కాని పది నెలల కాలంలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుంది

బీఆర్ఎస్ హయంలో ప్రజలకు లక్ష ఇండ్లు కూడా రాలేదు

అదే మా ప్రజా ప్రభుత్వం ఒకే సారి నాలుగున్నర లక్షల ఇండ్లకు మంజూరు చేసింది మేము ఉద్యోగాలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు ఇండ్లిస్తుంటే బి ఆర్ ఎస్ నాయకులు ఓర్వ లేకపోతున్నారు బీఆర్ఎస్ అంటే మహిళలను అణగదొక్కడం, అట్టడుగు వర్గాలను అణచివేడం,. అహంకారాన్ని ప్రదర్శించడం తప్ప ప్రజలకు ఏం చేసింది లేదనే సీతక్క ఎద్దేవా చేశారు 30 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి వంద ఏండ్ల తర్వాత కుల గణన చేసి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా చట్ట సభలో చట్టం చేయబోతున్నాం కాబట్టి మా ప్రభుత్వానికి గర్వంగా ఉంది మహిళా సంఘాలకు 21, 600 కోట్ల మేరా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నా ఉచిత బస్సు ప్రయాణం కాదు...బస్సును నిర్వహించే అధికారం ఇచ్చి మహిళలను ఓనర్లుగా మార్చా సోలార్ విద్యుత్ ప్లాంట్లు సొదరి మణులకు ఇస్తున్నాం అలాంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లవేళలా మహిళా సంక్షేమం కోసం అండగా నిలుస్తున్నారు రూ. 92 కోట్ల వడ్డీలను ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా సంఘాలకు విడుదల చేసి పెద్దన్నగా నిలిచారు అని మంత్రి సీతక్క కొనియాడారు బీఆర్ఎస్ హయంలో మహిళలకు దక్కాల్సిన 3500 కోట్ల వడ్డీలను ఎగ్గొట్టార పేరుకు 15 నోటిపికేషన్లు వేసి ప్రశ్నపత్రాలు లీక్ చేసింది బీజేపీకి కులం, మతం రాజకీయాలు తప్ప అభివృద్ధి పట్టద అధికారం కోసం జనాలను రెచ్చగొట్టడమే వారి పనిగా పెట్టుకున్నారు

**కాంగ్రెస్ ది త్యాగాల చరిత్ర** మహాత్మా గాంధీ నుంచి..రాజీవ్ గాంధీ వరకు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానుభావుల కుటుంబాలు అని గుర్తు చేశారు

ప్రజలే దేవుళ్ళు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆశీర్వదించాలని సీతక్క ప్రజలను కోరారు



# స్వశక్తితో బ్రతకడం ద్వారా మహిళల ఆత్మగౌరవం మరింతగా పెరుగుతుంది: డీజీపి జితేందర్ ఐపీఎస్







## వివక్ష లేని సమాజం మహిళల హక్కు. సమానత్వమే మనం వారికిచ్చే గౌరవం: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

**మల్కాజ్గిరి పల్లె వెలుగు మార్చి 16:** రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ వారి భాగస్వామ్యంతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడేలా భారీ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ మాట్లాడుతూ, సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి విధి అని తెలిపారు. మహిళలు గృహిణిగా, తల్లిగా, ఉపాధ్యాయురాలిగా, స్నేహితురాలిగా, కూతురిలా ఇలా విభిన్న పాత్రలు పోషిస్తూ పురుషుడి విజయంలోనూ, అతని సుఖసంతోషాలలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తారని, అటువంటి స్త్రీలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే స్త్రీలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదివి, వారిలో ఉన్న విభిన్న నైపుణ్యాలను, మేధస్సును ఉపయోగించుకొని వారి అర్హతలకు తగిన విధంగా ఉన్నత ఉద్యోగ అవకాశాలు దక్కించుకొని ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్త్రీలు ఆత్మగౌరవంతో బతకడం ద్వారా వారి విలువ మరింతగా పెరుగుతుందని, స్వశక్తితో బతకడం అనేది అందుకు మరింతగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. స్త్రీలు తమకున్న నైపుణ్యాలను కోల్పోకూడదని, వారికున్న మేధస్సును సమాజానికి ఉపయోగపడేలా చేయాలని అందుకోసం ఉత్సాహంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను దక్కించుకొని సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. మనదేశంలో అధిక సంఖ్యలో ఉన్న యువ జనాభా మనకు గొప్ప సంపద అని, ఆ యువశక్తిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే దేశం మరింతగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. రోజురోజుకూ ప్రపంచం మరింతగా కొత్త పుంతలు తొక్కుతోందని, అన్ని రంగాల్లోనూ పోటీతత్వం పెరుగుతోందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను, శక్తియుక్తులను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ, స్త్రీని గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని, స్త్రీని గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని తెలిపారు. మహిళలు తమ నైపుణ్యాలు మరియు మేధస్సును ఉపయోగించుకొని తమ స్వశక్తితో జీవించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం మరియు ఆత్మగౌరవం మరింతగా పెరుగుతాయని, అందుకు దోహదపడేలా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా దాదాపు 2800 మంది ఉత్సాహవంతులైన మహిళలు ఉద్యోగ అవకాశాల కోసం నమోదు చేసుకోగా వారిలో విభిన్న అర్హతలు, నైపుణ్యాలు కలిగిన దాదాపు 2323 మంది ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందిన మహిళలు తమ వృత్తి జీవితంలో మరింతగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటును కూడా భవిష్యత్తులో అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ లోని సభ్య కంపెనీలు గొప్ప మనసుతో ముందుకు వచ్చి ఎంతోమంది ఆశావహులైన మహిళలకు ఉద్యోగాలు కల్పించడం అనేది ఎంతో గొప్ప విషయమని ప్రత్యేకంగా అభినందించారు. మహిళలను పురుషులతో సమానంగా చూడడమే మనం వారికి ఇచ్చే గౌరవమని, ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీ పడుతున్న మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ ఐపిఎస్, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డిసిపి శ్యామ్ సుందర్, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి మరియు ఆర్ఎస్సి జాయింట్ సెక్రటరీలు: సేఫ్టీ %c% సెక్యూరిటీ ఫోరమ్:, శ్రీ వాసుదేవ్ రావు - గ్రూప్ డైరెక్టర్ సి డి సి %ంటీ%ం%, ఉమెన్స్ ఫోరం: డాక్టర్ రాధికానాథ్, శ్రీ సాయి సెక్యూరిటీ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్, ట్రాఫిక్ ఫోరమ్: శ్రీనివాస్, శ్రీనివాస టూర్స్ %c% ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్, సోషల్ బెటీచ్ ఫోరమ్:మిస్టర్ వంశీ ప్రోగ్రామ్ మేనేజర్ ఇనోసేస్, ఆర్.కె.ఎస్.సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.






## బెట్టింగ్ యాప్స్ వ్యవహారం... యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు



బెట్టింగ్ యాప్స్ పైనా, బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం చేసే వారిపైనా తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పోరాటం ఓ రేంజిలో కొనసాగుతోంది. తాజాగా, ప్రముఖ యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదైంది. ఈ విషయాన్ని సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ మాట్లాడినందునే అతడిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు.

ఐతేవల హర్షసాయి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, బెట్టింగ్ యాప్స్ ను తాను ప్రమోట్ చేయకపోతే ఇతరులు ప్రమోట్ చేస్తారని... ఆ డబ్బును ఎందుకు పోగొట్టుకోవడం... అందుకే బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం కల్పిస్తున్నానని చెప్పాడు. అంతేకాదు, ఆ విధంగా వచ్చిన డబ్బును పేదలకు పంచుతున్నానని వెల్లడించాడు. ఈ వీడియోను చూసిన సజ్జనార్... హర్షసాయిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చన్న బసవేశ్వర ఆలయానికి మోర్గె రమేష్ తండ్రి చెన్నప్ప విరాళం అందజేత



**నాగల్ గిద్ద మండల్ మార్చ్ /16/(పల్లె వెలుగు** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలోని మావినేల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ చెన్నబసవేశ్వర ఆలయానికి మోర్గే రమేష్ తండ్రి పేరు చెన్నప్ప గ్రామం ఖానాపుర్ తాలూకా ఔరాద్ ఆలయనికి మొత్తం ఎంత అయితే అంత మార్బల్ మరియు గ్రానైట్స్ ఇస్త అని ఒప్పుకోవడం జరిగింది దీని అంచనా రూ 2,51,000 అక్షరాల రెండు లక్షల యాబై ఒకటి వైలు వారికి గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మనోహర్ రావు పాటిల్, గణపతి, జగప్ప,జబ శర్నప్ప, విర్ శెట్టి ,శిల్పికళ్ళ అమోల్ బాబు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 16 పల్లె వెలుగు** రేపుసోమవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి ఈ క్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం లో పరీక్షలు రాసే విద్యార్థులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆల్ ద బెస్ట్ చెప్పారు విద్యార్థులంతా ప్రశాంత వాతావరణంలో చదువుకొని పరీక్షలు మంచి ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు విద్యార్థుల జీవితాల్లో ప్రధాన పాత్ర పోషించిన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు సాధించిన విజయాలను అంకితం చేయాలన్నారు.

## వైభవంగా అహోబిలేసుడికి తెప్పోత్సవం



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 16పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల తెప్పోత్సవము విశేషంగా నిర్వహించారు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన స్వామి అమ్మవార్లను వివరింప చేశారు. కీడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారితెప్పోత్సవాన్ని చూసి లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా అంటూ తమ భక్తిని చాటుకున్నారు.



## నేటి నుంచి10 వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉంటుంది. గడివేములఎస్సై సీసీ నాగార్జున రెడ్డి.




**గడివేముల పల్లె వెలుగు** పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు ఉంటుందని గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాల ఆవరణంలో ప్రభుత్వం నిర?యించిన కిలోమీటర్ల దూరంలో ఇలాంటి జిరాక్స్ సెంటర్లు అన్నీ ఖచ్చితంగా నిర?త కాలంలో పరీక్ష ముగిసే వరకు మూసివేయాలి, ,విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రం లో కి తీసుకెళ్లకుండగా బాల బాలికలకు వేరువేరుగా తనిఖీలు నిర్వహించబోతున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద144 విధించబోతున్నామని, ప్రత్యేక పోలీసు బృందాలతో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామని పత్రిక ముఖంగా తెలియజేశారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు ..




## మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు . ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు స్వయంగా భోజనాలు వడ్డించిన మంత్రి సవిత

అనంతపురంపెనుకొండ చీఫ్ బ్యూరో మార్చి 16పల్లె వెలుగు : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు సవిత అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని పెనుకొండ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం, హిందూ సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ముందుగా ఉపవాస దీక్ష విరమణ ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ సమాజంలో మనుషుల మధ్య సోదరభావం, సమానత్వాన్ని పెంపొందించే పండుగే రంజాన్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల్లో సమానత్వం నింపేదుకు ఇఫ్తార్ విందులు ఎంతో దోహదపడతాయన్నారు. ఐక్యత చాటిచెప్పేందుకు దోహద పడే ఇలాంటి కార్యక్రమం తాను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ముస్లింలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# మాతృమూర్తిరుణం



మంత్రాలయం మార్చి16 పల్లె వెలుగు (ప్రతినిధి) మాతృమూర్తి ఆదిశంకరాచార్యులవారు సన్యాసాశ్రమం స్వీకరించి తన ఆప్తులందరినీ త్యజించి వేళ్ళే ముందు తల్లి ఆర్యాంబ చాలా బాధ పడింది. శంకరా, నువ్వు నాకు ఏకైక పుత్రుడువి కదా! నన్ను వదలి వెళ్ళి పోతున్నావు, ఆఖరి క్షణాల్లో నాకని ఎవరున్నారు. నాకు దిక్కెవరు అని దీనంగా ప్రశ్నించింది. అమ్మా! ఏ సమయమైనా సరే, నీవు తల్చుకుంటే చాలు నీముందు వుంటాను. అన్నాడు శంకరుడు. భగవత్పాదులు శంకరాచార్యులవారి తల్లికి మరణకాలం సమీపించింది. మూసిన కళ్ళు తెరవలేదు. నేను తలచిన వెంటనే వస్తానన్నాడే శంకరుడు అని మనసులోనే తలుచుకుంటూ వున్నది ఆర్యాంబ. తల్లి తలచు కుంటున్నదన్న విషయం ఆదిశంకరులు గ్రహించారు. వెంటనే శ్రీక ృష?ని ధ్యానించారు. శ్రీక ృష?డు ఏం కావాలని అడిగాడు. కురుపితామహుడు భీష్మాచార్యునికి మోక్షం ఇచ్చినట్లుగా నామాత ృ మూర్తికిమోక్షం ప్రసాదించమని వేడుకున్నారు శంకరాచార్యుల వారు. అర్యాంబతలుచుకుంటే శంకరుడు వస్తానన్నాడే అని తపిస్తున్నప్పుడు అక్కడికి ఎవరో వస్తున్న అలికిడయింది. కళ్ళు కూడా తెరవలేని స్థితిలో వున్న ఆర్యాంబ చటుక్కున లేచి శంకరా! అంటూ , అక్కడికి వచ్చిన ఒక పసిబాలుని, గట్టిగా హ ృదయానికి హత్తుకుంది. బాలుని ఒంటి నిండా ఆభరణాలను గమనించిన ఆర్యాంబ, శంకరుడు సన్యాసి కదా ! యీ ఆభరణాలు ఎలావచ్చాయని అనుకున్నది. బరువెక్కిన కనురెప్పలను మెల్లిగా తెరచి చూసింది ఆర్యాంబ. అక్కడ తను అను నిత్యం పూజించే గురువాయూరు శ్రీక ృ ష?డు సాక్షాత్కరించి నిలచివుండడం గమనించింది. గురువాయూరప్పని చూసిన ఆర్యాంబ మహదానందంతో అప్పా నోరు తెరిచి, నీనామ జపం చేసే శక్తి కూడా లేని యీ దీనురాలి ఆఖరిక్షణాలలో నను చూసేందుకు వచ్చావా? క ృషా? అని మెల్లిగా గద్గద కంఠంతో పలికింది. శ్రీక ృష?డు వెంటనే నీ పుత్రుని ఆదేశం. రాకుండా ఉండగలనా? అమ్మను చూడకుండా వుండగలనా అని చిరునవ్వులు చిందిస్తూ అన్నాడు. అదే సమయానికి శంకరాచార్యులవారు కూడా అక్కడికి వచ్చారు. ఉప్పొంగిన ఆనందంతో ఆమాత ృమూర్తి శంకరునితో నాయనా నా భాగ్యమేమని చెప్పను? నిన్ను పుత్రుని గా పొంది నేను తరించాను. సాక్షాత్తు శ్రీక ృష? భగవానుడినే నా ముందు నిలబెట్టావుకదా, శంకరా!" అని కన్నీళ్ళు కార్చింది. గోపాలుని నేను నిలబెట్టడమేమిటి? నేను జన్మించినది మొదలు నీవు నాకోసం పడ్డ శ్రమకు కష్టాలకు బదులుగా నేనేమీ చేయలేకపోయాను. సాక్షాత్తు భగవంతుడే మానవరూపంలో పుట్టినా మాత ృ ప్రేమకు సాటిగా , ఎంతటి సేవచేసినా కన్నతల్లి ఎళీణం అణువంతైనా తీరదు.నేనైనా అంతే. నేను చేయగలిగిన దంతా నీదివ్య చరణాలకు హ ృదయ పూర్వకమైన సాష్టాంగ ప్రమాణం ఒక్కటే " అని మాత ృదేవత పాదాల ముందు మోకరిల్లారు ఆదిశంకరాచార్యులవారు.

సన్యాసాశ్రమం స్వీకరించి తన ఆప్తులందరినీ త్యజించి వేళ్ళే ముందు తల్లి ఆర్యాంబ చాలా బాధ పడింది. శంకరా, నువ్వు నాకు ఏకైక పుత్రుడువి కదా! నన్ను వదలి వెళ్ళి పోతున్నావు, ఆఖరి క్షణాల్లో నాకని ఎవరున్నారు? నాకు దిక్కెవరు అని దీనంగా ప్రశ్నించింది. అమ్మా ఏ సమయం అయినా సరే, నీవు తల్చుకుంటే చాలు నీ ముందు వుంటాను. అన్నాడు శంకరుడు. భగవత్పాదులు శంకరాచార్యులవారి తల్లికి మరణకాలం సమీపించింది. మూసిన కళ్ళు తెరవలేదు. నేను తలచిన వెంటనే వస్తానన్నాడే శంకరుడని మనసులోనే తలుచుకుంటూ వున్నది ఆర్యాంబ. తల్లి తలచు కుంటున్నదన్న విషయం ఆదిశంకరులు గ్రహించారు.వెంటనే శ్రీక ృష?ని ధ్యానించారు. శ్రీక ృష?డు ఏం కావాలని అడిగాడు. కురుపితామహుడు భీష్మాచార్యునికి మోక్షం ఇచ్చినట్లుగా నామాత ృ మూర్తికి మోక్షం ప్రసాదించమని వేడుకున్నారు శంకరాచార్యులవారు. అర్యాంబ తలుచుకుంటే శంకరుడు వస్తానన్నాడే అని తపిస్తున్నప్పుడు అక్కడికి ఎవరో వస్తున్న అలికిడయింది. కళ్ళు కూడా తెరవలేని స్థితిలో వున్న ఆర్యాంబ చటుక్కున లేచి శంకరా అంటూ అక్కడికి వచ్చిన ఒక పసిబాలుని, గట్టిగా హ ృదయానికి హత్తుకుంది. బాలుని ఒంటి నిండా ఆభరణాలను గమనించిన ఆర్యాంబ, ఆదిశంకరుడు సన్యాసి కదా ఆభరణాలు ఎలావచ్చాయని అనుకున్నది. బరువెక్కిన కనురెప్పలను మెల్లిగా తెరచి చూసింది ఆర్యాంబ.

అక్కడ తను అను నిత్యం పూజించే గురువాయూరు శ్రీక ృష?డు సాక్షాత్కరించి నిలచివుండడం గమనించింది. గురువాయూరప్పని చూసిన ఆర్యాంబ మహదానందంతోఅప్పా నోరు తెరిచి, నీ నామజపం చేసే శక్తి కూడా లేని యీ దీనురాలి ఆఖరిక్షణాలలో నను చూసేందుకు వచ్చావా? క ృషా? అని మెల్లిగా గద్గద కంఠంతో పలికింది.శ్రీక ృష?డు వెంటనే నీ పుత్రుని ఆదేశం. రాకుండా ఉండగలనా? అమ్మను చూడకుండా ఉండగలనా అని చిరునవ్వులు చిందిస్తూ అన్నాడు. ఆసమయానికి శంకర ఆచార్యులవారు కూడా అక్కడికి వచ్చారు.

ఉప్పొంగిన ఆనందంతో ఆ మాత ృమూర్తి శంకరునితో నాయనా ! నా భాగ్యమేమని చెప్పను? నిన్ను పుత్రుని గా పొంది నేను తరించాను. సాక్షాత్తు శ్రీక ృష? భగవానుడినే నా ముందు నిలబెట్టావుకదా, శంకరా!" అని కన్నీళ్ళు కార్చింది .గోపాలుని నేను నిలబెట్టడం ఏమిటి? నేను జన్మించినది మొదలు నీవు నాకోసం పడ్డ శ్రమకు , కష్టాలకు బదులుగా నేనేమీ చేయలేకపోయాను. ముందు మోకరిల్లారు ఆదిశంకరాచార్యులవారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 16 ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో గల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ఈ సందర్భంగా శివ నీలకంఠ ప్రసంగిస్తూ, "ఆంధ్రులు ఉన్నంత కాలం శ్రీ పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసిన ఆయన ద ృఢసంకల్పం, త్యాగనిరతి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం. నేడు శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా హ ృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాము" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ విరుపాక్షి రెడ్డి జిల్లా చేనేత అధ్యక్షులు శ్రీ ఎం.కె. శివప్రసాద్ ,జిల్లా అధికార ప్రతినిధి శ్రీ కదిరికోట సునీల్ కుమార్ ,నందవరం మండల ప్రధాన కార్యదర్శి శ్రీ పేట శ్రీనివాస్ రెడ్డి ,పెద్ద మరివీడు ఉప సర్పంచ్ యం.నరసన్న ఆచారి ,నది కైరవడి మాజీ సర్పంచ్ క ృష?మూర్తి ,ఎమ్మిగనూరు పట్టణ 25 వార్డు ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి గారు,6వ వార్డు కార్యకర్తలు గిరి,నరేష్, పెద్ద నెలటూరు యువ నాయకులు జహంగీర్ ,మసీదుపురం నాయకులు కె.ఆంజనేయులు ,కనకవీడు చంద్రశేఖర్ ఆచారి ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



# మైలవరం జలాశయం తాజా సమాచారం



జమ్మలమడుగు మైలవరం పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 16 మైలవరం రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 6.3 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.07 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు జల వనరుల శాఖ అధికారులు ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. మైలవరం జలాశయంలోనికి ఇన్ ఫ్లో లేదని తెలిపారు. మైలవరం జలాశయం నుంచి ఉత్తర కాలువకు 80 క్యూసెక్కులు, దక్షిణ కాలువకు 110 క్యూసెక్కులు, %ూఝ% 36 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుందన్నారు.

# తెల్లరేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్



ఏపీ అమరావతి పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 16 ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు శుభవార్త చెప్పింది. ఏప్రిల్ నుండి కంది పప్పు పంపిణీని పునఃప్రారంభించనున్నట్లు తెలిపింది. కందిపప్పు సరఫరాలో కొరత ఏర్పడిన నేపథ్యంలో పప్పు పంపిణీని నిలిపివేశామని.. మార్కెట్‌లో కందిపప్పు ధరలు అధికంగా ఉండటంతో ఇప్పుడు తిరిగి కందిపప్పు సరాఫరా చేయాలని నిర?యం తీసుకున్నట్లు తెలిపింది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైట్ చేస్తున్నాయని, బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, మేనిఫెస్టోలో లేని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ అభివ ృద్ధి, మూసీ ప్రక్షాళన, హైడ్రా వంటి అంశాలను ఎందుకు తెరపైకి తెస్తున్నారని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్ దుబాయ్ లో ఏం చేశారో రికార్డులు ఉన్నాయని రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ, వాటిని ఎందుకు బయటపెట్టడం లేదని ఆయన నిలదీశారు. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ వంటి అంశాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలను విస్మరించి, ప్రశ్నలకు దాటవేస్తూ ఏకపాత్రాభినయం చేస్తున్నారని అన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇవాళ అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సమాధానాలు చెప్పకుండా ఎదురుదాడి చేస్తున్నారని, ఆయన ప్రసంగం నిస్సారంగా ఉందని తెలిపారు. శాసనసభలో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అయితే వాటి ఊసే లేదని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అభివ ృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని స్థితిలో రేవంత్ సర్కార్ ఉందని ఆయన విమర్శించారు.

# ఏపియుడబ్ల్యూజే 2025 డైరీ ఆవిష్కరణ

## వైయస్సార్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై .ప్రదీప్ రెడ్డి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 16 ఏపియుడబ్ల్యూజే డైరీ ని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు, మంచాల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వై, ప్రదీప్ రెడ్డి ఆవిష్కరించారు. శనివారం ఎమ్మిగనూరు లో భీమ నిలయం ఎమ్మెల్యే వై, బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వై ,ప్రదీప్ రెడ్డి ఏపియుడబ్ల్యూజే డైరీ ని జర్నలిస్టుల అధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఏపియుడబ్ల్యూజే కమిటీ సభ్యులు ప్రదీప్ రెడ్డి ని శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విలేకరులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు వగరూరు జయరాజ్, ప్రధాన కార్యదర్శి హుశేని, కోశాధికారి షాబువలి, కార్యనిర్వాహక కార్యదర్శి సూర్యనారాయణ చార్యులు ,సాగర్,మండల గౌరవాధ్యక్షులు రానోజిరావు, మండల అధ్యక్షులు భీమరాయ, నాగరాజు, శివ రాం, వడ్డే వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## నిన్న రాత్రి మా ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి చొరబడ్డాడు: డీకే అరుణ

గత రాత్రి తమ ఇంట్లోకి ఓ దుండగుడు చొరబడ్డాడని బీజేపీ ఎంపీ డీకే అరుణ వెల్లడించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో ఉన్న సీసీ కెమెరాల కనెక్షన్ కట్ చేశాడని తెలిపారు. ఆ గుర్తుతెలియని వ్యక్తి దాదాపు గంటన్నర పాటు తమ ఇంట్లో ఉన్నాడని వివరించారు. తాను ఇప్పటికే చాలాసార్లు భద్రత కోసం అడిగానని, కానీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని డీకే అరుణ ఆరోపించారు. తమ కుటుంబానికి భద్రత చాలా అవసరం అని స్పష్టం చేశారు.

నిన్న రాత్రి తమ ఇంట్లోకి ప్రవేశించిన ఆ వ్యక్తి... చోరీ కోసం వచ్చి ఉంటే ఏదైనా పట్టుకెళ్లి ఉండాలి... కానీ అలా జరగలేదు అని డీకే అరుణ వెల్లడించారు. ఇప్పటికైనా తమ భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తన తండ్రిపై దాడి జరిగిన సంగతి తెలిసిందేనని, తాజా ఘటనతో తమ కుటుంబ సభ్యులు చాలా ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

# 40 సంవత్సరములు అయిన రోడ్డు సౌకర్యం లేని ఎన్టీఆర్ కాలనీ




ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చ్ 16 ఎమ్మిగనూరు పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర చేపట్టిన సందర్భంగా 40 సంవత్సరములు అయిన రోడ్డు సౌకర్యం లేని ఎన్టీఆర్ కాలనీలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ నాయకులు బి రాముడు కే క ృష? లక్ష్మినరసయ్య మాట్లాడుతూ 1984 - 1985 సంవత్సరములో స్వర్గీయ ఎన్టీ రామారావు గారు సీఎంగా ఉన్నప్పుడు ఎన్టీఆర్ ని పేరు మీద వందల గ ృహాలు కట్టించారు అప్పుడు వేసిన రోడ్లు ఇంతవరకు రోడ్లు వేయలేదు సుమారు 40 సం, లుశఅయిన ఈ కాలనీ ప్రజలకు రోడ్డు సౌకర్యం లేదు ఇప్పటికీ నాలుగు సార్లు పాలకులు, కొత్త రోడ్డు కోసం భూమి పూజ చేశారు కానీ మెయిన్ రోడ్డు వేయలేదు నాలుగో వార్డు ఆరో వార్డు మధ్యనున్న మెయిన్ రోడ్డు ను ఎందుకు వేయడం లేదని కాలనీవాసులు పాలక ప్రభుత్వాన్ని ప్రశ్నించారు అనేక రకాల పన్నులు చెల్లిస్తున్నప్పటికీ రోడ్లు వేయడం లేదు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో రోడ్డు మీద వచ్చే నీరంతా మా ఇళ్లలోకి వస్తున్నాయి దీనివల్ల గ ృహాలు కుంగిపోతున్నాయి డ్రైనేజీలు సమస్యలు తీవ్రంగా ఉన్నాయి ఎన్నికల సభల్లో మా ప్రభుత్వం వస్తే ఎన్టీఆర్ కాలనీ నందనవనం చేస్తాం హామీలు ఇచ్చినప్పటికీ నేటికీ టిడిపి ప్రభుత్వం 9 నెలలు కావస్తున్న అన్న గారి కాలనీ ని విస్మరించడం సరైంది కాదన్నారు కాబట్టి ఇంటి నెంబర్ 9/992 నుండి 9/1164 లైన్ మొత్తం మరియు 9/1238 నుండి 9/1146 నుండి కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు సురేష్ కే క ృష? స్థానిక నాయకులు పి మహమ్మద్, బర్మోజీ, నర్సోజి, నరసింహులు, మోహిన్, ఆటో భాష, కాజా, వీరేష్, ఆటో లింగమూర్తి గౌస్, కాలినివాసులు పాల్గొన్నారు

# ‘పట్టు’పడితే పూర్వవైభవం

## పలమనేరులో దశాబ్దకాలంగా మూతపడ్డ పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రం

## నిరుపయోగంగా మారిన కోట్లాది రూపాయల భవనాలు, పరికరాలు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దాదాపు 38 వేల ఎకరాల్లో మల్బరీ సాగవుతోంది. అయినా పలమనేరులోని పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రం దశాబ్ద కాలంగా మూతపడింది. ఒకప్పుడు ఈ కేంద్రం కీలకపాత్ర పోషించింది. ఇప్పుడు పట్టించుకునే నాథుడి కోసం ఎదురుచూస్తోంది. ప్రభుత్వం కాస్త శ్రద్ధ పెడితే పూర్వవైభవం సంతరించుకుంటుంది. పలమనేరులో నాలుగు దశాబ్దాల క్రితం పట్టణానికి ఆనుకుని 7.5 ఎకరాల స్థలంలో పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు రెండు దశాబ్దాలపాటు ఇక్కడ పట్టుగుడ్లు ఉత్పత్తి చేశారు. సుమారు 50 కోట్లకుపైగా విలువైన స్థలంలో ఈ కేంద్రం ఏర్పాటైంది. పట్టుగుడ్ల ఉత్పత్తికి అవసరమైన పలు భవనాలను కోట్లాది రూపాయలు వెచ్చించి ఇక్కడ నిర్మించారు. అంతేగాక పట్టుపురుగులకు కావాల్సిన మల్బరీ తోటలను కూడా సాగు చేస్తుండేవారు. ఇందుకోసం ఒక పెద్ద వ్యవసాయ బావిని, పంపుషెడ్డును కూడా పట్టు పరిశ్రమశాఖ అప్పట్లో నిర్మించింది. నీటిని లిఫ్టింగ్ చేసి, నిల్వ ఉంచడానికి ఒక విశాలమైన తొట్టెను కూడా బావిపక్కనే ఏర్పాటు చేశారు. ఈ బావిలో వేసవి కాలంలో తగిన మేర నీరు రావడం లేదని నాలుగు బోర్లు వేశారు. రెండు బోర్లలో నీరు సరిగా రాలేదని.. మోటర్లు తొలగించారు. నేడు వ్యవసాయ బావికున్న మోటరు, రెండు బోర్లకున్న మోటర్లు తుప్పు పడుతున్నాయి. అప్పట్లో నాటిన యుకలిప్టస్ మొక్కలు నేడు దాదాపు 100 అడుగుల ఎత్తు పెరిగాయి. మల్బరీ తోటలకు నీరు అందించడానికి లక్షలాది రూపాయలు వెచ్చించి వేసిన పైపులైన్లు కూడా వృథా అయ్యాయి.

**వృథాగా ట్రాన్స్‌ఫార్మర్** మెరుగైన విద్యుత్ సరఫరా కోసం అప్పట్లో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఇది కూడా ప్రస్తుతం వృథాగా పడి ఉంది.

**వర్మికల్చర్ షెడ్డుదీ అదేదారి** నాణ్యమైన మల్బరీ ఆకు ఉత్పత్తి కోసం వర్మి కల్చర్ షెడ్డును నిర్మించారు. ఇక్కడ ఎరువును తయారు చేసి.. మల్బరీ తోటలకు వినియోగించేవారు. ప్రస్తుతం ఈ షెడ్డు కూడా నిరుపయోగమైంది.

**చీకటి, అసాంఘిక కార్యకలాపాలు** పట్టణ పొలిమేరల్లో ఉండటంతో నేడీ కేంద్రం చీకటి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. మందుబాబులు, పేకాటరాయుళ్లకు అడ్డాగానూ తయారైంది.

**ప్రత్యేకాధికారి మదనపల్లెలో..** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పట్టుగుడ్ల తయారీ కోసం ఒక ప్రత్యేక అధికారిని పట్టుపరిశ్రమ శాఖ నియమించింది. ఆ అధికారి మదనపల్లెలో ఉంటూ పట్టుగుడ్ల ఉత్పత్రి కేంద్రాన్ని పరిశీలిస్తుంటారని సెరికల్చర్ శాఖ సిబ్బంది చెబుతున్నారు. జిల్లా విభజనతో మదనపల్లె.. అన్నమయ్య జిల్లాకు వెళ్లినా.. పర్యవేక్షణ మాత్రం అక్కడి అధికారి పరిధిలోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఇకనైనా జిల్లాలోని పట్టుపరిశ్రమ అధికారులు, ప్రభుత్వం స్పందించి ఈ పట్టుగుడ్ల తయారీ కేంద్రానికి పూర్వవైభవం తేవాలని స్థానికులు కోరుతున్నారు.

# తాగుబోతోడు జాతిపితా?

**లక్ష కోట్లు దోచుకున్నోడు.. టీవీ, పేపర్లు పెట్టినోడు..**

**ప్రజల రక్తం తాగినోడు జాతిపిత ఎట్లయితడు?**

**మహాత్ముడికి.. మందు లేనిదే లేవని కేసీఆర్‌కు పోలికా?**

**తెలంగాణ జాతిపిత.. కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్**

**పదేళ్లలో కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేస్తే..**

**15 నెలల్లో రూ.1.53 లక్షల కోట్ల అసలు, మిత్తి కట్టాం**

**కాంగ్రెస్ ప్రాజెక్టులపై దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి**

**బీఆర్ఎస్ నిర్మించింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం**

**సభకు రానోనికి విపక్ష హెూదా.. 55 లక్షల జీతమెందుకు?**

**క్యాప్సికంతో కోట్లు సంపాదించే విద్య ప్రజలకూ చెప్పాలి**

**స్టేషన్ ఘన్‌పూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**ఇక అప్పులు చేయం.. ఆదాయాన్ని పెంచి, రాష్ట్ర ప్రజలందరికీ పంచుతామని వెల్లడి**





**వరంగల్, మార్చి 16 :** తాగుబోతోడు జాతిపిత అయితడా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణను జలగల్లాగా పీడించుకొని, ప్రజల రక్తం తాగినోడెవ్వడూ తెలంగాణకు జాతిపిత కారని అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో రూ.800 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన సభలో ఆయన మాట్లాడారు. ‘ఇక్కడున్న ప్రజలను అడుగుతున్నా.. ఎవడయ్యా జాతిపిత? తాగుబోతోడు జాతిపిత అయితడా?’ అని మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. “మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణకు జాతిపిత అట. మిత్రులారా.. మన జాతిపిత గురించి మీకు తెలుసు కదా? జాతిపితకు మందు వాసన పడతదా? గుజరాత్‌లోనే మందు బంద్ పెట్టించిండు. జాతిపిత గాంధీజీ ఆశ్రమాల్లో ఉన్నారు. మరి ఈ జాతిపిత వాసన లేకుండా నిద్ర లేస్తడా? ఆయన చిన్నచిన్న దళితవాడల్లో గడిపితే.. ఈయన వందల ఎకరాల ఫాంహౌసలో ఉంటున్నడు. ఈయన జాతిపిత ఎట్లయితడని నేను అడుగుతున్నా. జాతిపిత అంటే ఎవరు? ఏ పదవి లేకున్నా.. ఈ దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం సర్వం ధారపోసిన కొండా లక్ష్మణ్ బాపూజీనో.. ప్రొఫెసర్ జయశంకరో అవుతరు. అంతేకానీ, నోరు తెరిస్తే అబద్ధాలు చెప్పేటోడు.. తెలంగాణను దోచుకున్నోడు.. వందల ఎకరాల్లో ఫాంహౌసలు కట్టుకున్నోడు.. లక్ష కోట్ల రూపాయలు సంపాదించుకున్నోడు.. టీవీలు, పేపర్లు పెట్టుకుని అబద్ధాలను విషప్రచారం చేసేటోడు తెలంగాణకు జాతిపిత ఎట్లయితడని తాటిచెట్టు లాగా పెరిగినాయన (హరీశ్‌రావు)ను అడుగుతున్నా” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటు వాఖ్యలు చేశారు.

**15 నెలల్లో రూ.1.53 కోట్ల అప్పులు కట్టినం** తెలంగాణ వచ్చినప్పుడు ధనిక రాష్ట్రమని.. దాన్ని కేసీఆర్ చేతిలో పెడితే అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆ రోజు నెలకు రూ.500 కోట్ల అసలు, మిత్తి కట్టే అప్పుంటే.. ఈ రోజు అసలుకే ప్రతి నెలా రూ.6500 కోట్లు కడుతున్నామని చెప్పారు. మొత్తంగా రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. వీటికి అసలు, మిత్తి రూ.1.59 లక్షల కోట్లు చెల్లించాల్సి వచ్చిందని చెప్పా రు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.20 లక్షల కోట్ల ఆదాయాన్ని తెచ్చుకుందని, ఆ డబ్బంతా ఎక్కడికి పో యిందని ప్రశ్నించారు. ‘కేసీఆర్ చేసిన అప్పులకు రూ.1.53 లక్షల కోట్లు బ్యాంకులకు అసలు, మిత్తి కట్టినం. ఈ సొమ్ము ఉండుంటే 15 నెల్లలో 30 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేవాళ్లం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు లేకుండా చేసేవాళ్లం. 75 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసేవాళ్లం’ అని రేవంత్ అన్నారు. పాపాల భైరవుడు ఫాంహౌ స్‌లో రెస్ట్ తీసుకుంటూ, తన వాళ్లతో మమ్మల్ని తిట్టిస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్ర ఆదాయం, అప్పులపై ఉన్నది ఉన్నట్లుగా అసెంబ్లీలో చెబుతానని, ఆ ఆదాయాన్ని ఎలా వాడాలనేదానిపై ప్రజల సూచనలు తీసుకొని ముందుకెళ్తామని చెప్పారు. కేసీఆర్ చేసిన అప్పులకు రూ.88 వేల కోట్లు అసలు, రూ.65 వేల కోట్ల మిత్తి కట్టామంటే రాష్ట్రంలో ఎంత దారుణమైన పరిస్థితి ఉందో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ఇక అప్పులు చేయబోమన్నారు. తెలంగాణ ఆదాయా న్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతో ఉన్నామని తెలిపారు. కేసీఆర్ పాపాల చిట్టా అసెంబ్లీలో చె ప్పానని, ఇది ఇంటర్వెల్ మాత్రమేననిబీ 19, 20 తేదీ ల్లో జరిగే సమావేశాల్లో ఇంకా చెబుతానన్నారు.

**కేసీఆర్.. ప్రాజెక్టులపై చర్చకు రా..** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరిట రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, అందులో ఒక్క కాళేశ్వరానికే రూ.1.02 లక్షల కోట్లు పెట్టిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. మూడేళ్లలోనే కాళేశ్వరం కట్టడం.. కూలడం జరిగిపోయాయని విమర్శించారు. అది కాళేశ్వం కాద ని, కూలేశ్వరమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాం లో ఒక్క ప్రాజెక్టు కట్టలేదని బావాబామ్మర్దులు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల గురించి ఈ పిల్ల కాకులకు ఏం తెలుసని ధ్వజమెత్తారు. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలని సవాల్ చేశారు. అసెంబ్లీకి రాని కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకు, రూ.55 లక్షల జీతం ఎందుకని నిలదీశారు. ప్రభుత్వ టీచర్లు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు జీతం తీసుకొని విధులకు రాకుండా ఎక్కడైనా ఉంటారా? అని రేవంత్ అన్నారు. ‘80 వేల పుస్తకాలు చదివిన మేధావి.. జీతం తీసుకుని ఫాంహౌసలో పడుకుంటారా..? అసెంబ్లీకి వచ్చి మీ అనుభవంతో ప్రజలకు ఉపయోగపడే సూచనలు ఎందుకు చేయ డం లేదు? క్యాప్సికం పండిస్తే కోట్ల ఆదాయం వస్తాయన్న కేసీఆర్.. ఆ నైపుణ్యం ఏమిటో ప్రజలకు చెప్పా లి. బయటకు రావడం ఇబ్బందైతే ఫాంహౌసకే రోజూ వెయ్యి మందిని పంపిస్తాం. ఆ నైపుణ్యం ఏంటో చెప్పాలి. నిరుద్యోగులకు ఆ నైపుణ్యాన్ని నేర్పిస్తే వారు కూడా మీలాగే సంపాదించుకుంటారు’ అని రేవంత్ ఎద్దేవా చేశారు.

**మాకు ఉద్యోగాలు కల్పించండి సీఎం సభలో కళాకారుల నిరసన.. కుర్చీలు ఎక్కి ఫ్లెక్సీ ప్రదర్శన** స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి తెలంగాణ ఉద్యమంలో కళాకారులుగా పనిచేసిన వారిని గత ప్రభుత్వం విస్మరించగా.. ప్రస్తుత ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తోందని రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాకారులు ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ సీఎం సభలో నిరసన వ్యక్తం చేశారు. సభలో సీఎం ప్రసంగిస్తున్న సమయంలో మహిళా కళాకారులు ఒక్కసారిగా కుర్చీల పైకి ఎక్కి వారి వెంట తెచ్చుకున్న ‘మా ఉద్యమ, నిరుద్యోగ కళాకారులకు సారథిలో ఉద్యోగాలు కల్పించాలి’ అని రాసి ఉన్న ఫ్లెక్సీని ప్రదర్శించారు. సీఎం వెంటనే స్పందించి.. ‘చూశాను కూర్చోండి..’ అని సూచించారు. అక్కడ ఉన్న మహిళా పోలీసులు వారిని కిందకు దింపి సభ నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ సందరరేగా కళాకారులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో తాము కళాకారులుగా పనిచేశామని, గత ప్రభుత్వం రాష్ట్రంలో 550 మందికి తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. నిజమైన కళాకారులమైన తమలాంటి 750 మందిని విస్మరించిందన్నారు.

**ఇబ్బందులున్నా.. గ్యారెంటీలు అమలు చేస్తున్నాం..** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా.. గ్యారెంటీలను అమలు చేస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణిస్తే, ప్రభుత్వం ఆర్టీసీకి రూ.5 వేల కోట్లు చెల్లించిందని చెప్పారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును 50 లక్షల కుటుంబాలకు అందిస్తున్నామని, రూ.20,610 కోట్లు రైతులకు రుణమాఫీ చేశామని వివరించారు. పది నెలల్లోనే 57,946 మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 11 వేల మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని, గ్రూపు పరీక్షలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించి, ఫలితాలు కూడా వెల్లడించామని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆదాయానికి, ఖర్చులకు పొంతన కుదరడం లేదని, అయినప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తుంటే తనను తిట్టిస్తున్నారని సీఎం చెప్పారు. కొందరు దొంగలు, తోడు దొంగలు ఉన్నారని, అలాంటి వారిని వదిలిపెట్టేది లేదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సభలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వాన్ని కూలగొట్టే యత్నాలు** బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.లక్ష కోట్లను దోచుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. దోచుకున్న డబ్బులతో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కర్రుకాల్చి వాత పెట్టినా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రావడం లేదన్నారు. నిజాలు బయట పడతాయనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, అధికారం పోయినా వాళ్ల అహంకారం తగ్గడం లేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో పంటలు ఎండడానికి కారణం గత పాలకులేనన్నారు. ప్రభుత్వం హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తోందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుంటే బీఆర్ఎస్, బీజేపీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి సీతక్క ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సభ సందరరేగా బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్యను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.

# కెంకెరలో త్రాగునీటి సమస్య పరిష్కరించిన తెదేపా శ్రేణులు

## కొత్త బోరులో పుష్కలంగా నీళ్లు లభించడంపై మాజీ ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**అమరాపురం పల్లె వెలుగు మార్చి 16:** మండల పరిధిలోని హేమావతి పంచాయతీ కెంకేర గ్రామంలో నీటి కొరతను తీర్చిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి నీటి కొరత ఉంది అని తెలుపగా సత్వరమే స్పందించి కేంకెర గ్రామంలో త్రాగునీటి బోరును తవించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు, దాదాపుగా 620 అడుగులు బోరుతవించగా రెండున్నర ఇంచులు నీరు సమృద్ధి గ లభించింది , కెంకెర గ్రామస్తులు ఎమ్మెల్యేగారికి మాజీ ఎమ్మెల్సీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయ కుమార్, గొల్ల మర నపల్లి రామచంద్రప్ప, పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ, నింగె గౌడ్, తిప్పే స్వామి, శివన్న, గోపాల్, గిరీష్, కుమార్,మంజునాథ్, పాండురంగప్ప, గోవింద్ రాయ దేవరాజు, జయప్ప, ఆయకట్టు సంఘం అధ్యక్షులు హనుమంతరాయ, నారాయణప్ప, ప్రభాకర్, మహాలింగప్ప తదితరులు సమృద్ధిగా నీరు లభించడంతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ కి కేంకేర గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొఫెసర్ యోజిత ఆత్మహత్యపై డి.ఎస్.పి వెంకటేశ్వర్లు వివరణ




**బుక్కరాయసముద్రం రాయసముద్రం అనంతపురం జిల్లా మార్చ్ 16 పల్లె వెలుగు** బి.కే.ఎస్. మండల కేంద్రంలోని సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ యోజిత ఆత్మహత్య పై అనంతపురం రూరల్ డీస్పీ వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. యోజితమృత్యువు తల్లిదండ్రులు ఇచ్చిన పిర్యాదు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేశామన్నారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని సొంత గ్రామమ్ చాటిసగాడ్ రాష్ట్రం రాయాపూర్ తరలించమన్నారు.

## ఈవ్ టీజింగ్, ఓపెన్ డ్రింక్ ల పై పోలీస్ డ్రోన్ నిఘా!



**అనంతపురం అర్బన్ మార్చ్ 16 పల్లె వెలుగు** అనంతపురం నగరం లో మహిళా భద్రతా భాగంగా జిల్లా యస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సివారు కాలనీ రెండవ పట్టణ పోలీస్ లు డ్రోన్ ల తో నిఘా వేశారు. ఈవ్ టీజింగ్,ఓపెన్ డ్రింక్ ల పోలీసులు గట్టి నిఘా పెట్టారు. పసి కందుల మనసులప పై ఇది సినిమా ప్రభావం. రాజ్యాంగం గురించి, మానవతావాదం చాటి చెప్పే’ జై బీమ్’లాంటి సినిమా ల కు ఈ సమాజం లో ఎటువంటి ఆదరణ లేదు. పుష్పా, 1,2 ల కు మాత్రం పెద్ద పీట! కనీసం ఈ వీడియో చూసిన తరువాతైనా ఈ సెన్సార్ బోర్డు, ఈ చట్టాలు కళ్ళు తెరచుకొంటాయని కోరుకుందాం

## నలుగురు పిల్లల్ని అనాథలుగా వదిలి.. భార్యాభర్తల ఆత్మహత్య

ఆర్థిక సమస్యల నేపథ్యంలో తల్లిదండ్రులు తీసుకున్న తీవ్ర నిర?యాలు అభంశుభం తెలియని నలుగురు చిన్నారులను రోడ్డున పడేశాయి. ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లల పోషణ భారంగా మారిందనే మనస్తాపంతో ఆత్మహత్యకు యత్నించిన భార్య మరణించిందనే వార్త విన్న కాసేపటికే ఆమె భర్త కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో వారి సంతానం అనాథలుగా మిగిలారు. ఈ హృదయవిదారక ఘటన సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... ఎల్లారెడ్డిపేటకు చెందిన కెమ్మసారం నాగరాజు (35) మొదటి భార్య కొంతకాలం క్రితం అనారోగ్యంతో మరణించింది. ఆ దంపతులకు మీనాక్షి(9), మహేష్ (7) అనే సంతానం ఉన్నారు. మొదటి భార్య మరణించడంతో నాగరాజు.. రామాయంపేటకు చెందిన భాగ్య (32)ను రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి లక్ష్మి(5), శ్రావణ్(4) అనే పిల్లలు ఉన్నారు. నాగరాజు కుటుంబం స్థానికంగా ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో నివాసముంటోంది. కూలీపనులు చేసుకుని నాగరాజు భార్యాబిడ్డలను పోషించుకుంటున్నాడు. అయితే, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో భాగ్య ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తమ ఇంట్లోనే పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన ఇరుగుపొరుగు ఆమెను సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. భాగ్య అప్పటికే చనిపోయిందని వైద్యులు చెప్పారు. అప్పటిదాకా అక్కడే ఉన్న నాగరాజు భార్య మరణవార్త విన్న వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కాసేపటికి తన కుటుంబీకులకు ఫోన్ చేసి తాను కూడా పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి కట్ చేశాడు. కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. నాగరాజు సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు అతడు ఉన్న లొకేషన్‌ను వెళ్లారు. సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి సమీపంలోని చెట్ల మధ్య అచేతనంగా పడి ఉన్న నాగరాజును రాత్రి ఎనిమిది గంటలప్పుడు గుర్తించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com